

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..




**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 274 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, జనవరి, 6, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఏడాది కాలంలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చాం

గ్రూప్-1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం: సీఎం రేవంత్ రెడ్డి
ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్ రెడ్డి
దేశంలోనే ఇదొక రికార్డు అని స్పష్టీకరణ



హైదరాబాద్ ,జనవరి, 05 , తెలంగాణ పత్రిక : తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏడాది కాలంలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. పదేళ్లుగా పేరుకుపోయిన ఉ ద్యోగాలు ఇప్పుడు ఇస్తున్నామని తెలిపారు. గత 14 ఏళ్లలో గ్రూప్-1 నియామకాలు చేపట్టలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఎన్నడూ ఒకేసారి 563 గ్రూప్-1 ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. తాము గ్రూప్-1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. మార్చి 31 లోపు గ్రూప్-1 నియామకాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

## వెల్ కం టు.. చర్లపల్లి రైల్వే స్టేషన్...



ఓపెనింగ్‌కు చర్లపల్లి టెర్మినల్

## సర్వం సిద్ధం..

హైదరాబాద్ ,జనవరి, 05 , తెలంగాణ పత్రిక : వెల్ కం టు చర్లపల్లి రైల్వే స్టేషన్...యస్..చర్లపల్లి రైల్వే టెర్మినల్ సిద్ధమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం (జనవరి 6 వ తేదీన) వర్చువల్ గా ప్రారంభించనున్నారు. దాదాపు వంద ఏళ్ళ తరవాత భాగ్యనగరం లో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి వచ్చింది. అన్ని పనులు పూర్తి చేసుకొనీ ప్రజలకి ఆదు బాటులోకి వచ్చేందుకు సిద్ధం అయింది చర్లపల్లి రైల్వే స్టేషన్. జంట నగరలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడ ద్వారా సేవలు అందిస్తున్నాయి. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్నరద్దీ,అవసరాలను తీర్చడానికి,సిటీ శివారు లో చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు రైల్వే అధికారులు. 430 కోట్ల రూపాయల తో విశాలంగా, ఆధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేశారు.పూర్తి గా ఎయిర్ పోర్ట్ తరాల లుక్ తో ఈ సోమవారం నుండి ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది కొత్త టెర్మినల్. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు ట్రాఫిక్ భారం తగ్గనుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి లో ఇప్పుడు 25 జతల రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది.



### నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

- ప్రారంభోత్సవంలో పాల్గొననున్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- దాదాపు వంద ఏళ్ళ తరవాత భాగ్యనగరంలో అందుబాటులోకి రానున్న మరో రైల్వేస్టేషన్
- 430 కోట్ల రూపాయలతో విశాలంగా, ఆధునిక మౌలిక సదుపాయాలతో ఏర్పాటు..
- సుమారు 50వేల మంది ప్రయాణికులకు తగ్గనున్న ట్రాఫిక్ భారం
- వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం
- డిల్లి,మద్రాస్, కొలకత్తా,వైజాగ్ వైపు వెళ్లె ట్రైన్‌లను చర్ల పల్లి నుండి నడపనున్న రైల్వే శాఖ
- 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మొత్తం 9 ప్లాట్‌ఫాంలు
- 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటు
- ప్రయాణికుల కోసం వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు,
- రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సిద్ధం...

## అల్లు అర్జున్ కు మళ్లీ నోటీసులు..?

కిమ్స్ ఆసుపత్రికి రావొద్దంటూ నోటీసులు అందజేసిన రాంగోపాల్ పేట పోలీసులు
ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్.. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సంతకం చేసి వెళ్లిన పుష్ప..



హైదరాబాద్,జనవరి, 05 , తెలంగాణ పత్రిక :సినీ హీరో అల్లు అర్జున్ కు పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ లోని అల్లు అర్జున్ నివాసానికి రాంగోపాల్ పేట పోలీసులు చేరుకున్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి చనిపోగా, ఆమె కొడుకు శ్రీతేజ్ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఆ బాలుడిని త్వరలోనే పరామర్శి స్తానంటూ అల్లుఅర్జున్ ఇటీవల పేర్కొన్నారు. శనివారం నాంపల్లి కోర్టురెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో శ్రీతేజ్ ను పరామర్శిం చేందుకువెళ్లేఅవకాశం ఉందని పోలీసులు భావించారు.ఈ నేపథ్యంలోనే శ్రీతేజ్ ను పరామర్శించేందుకు కిమ్స్‌కు రావొద్దని సూచిస్తూ రాంగోపాల్ పేట పోలీసులు అల్లు అర్జున్ కు నోటీసులు అందజేశారు.




## రైతు భరోసా రూ.12 వేలకు పెంచాం



ఈ నెల 26 నుంచి రైతు భరోసా అందిస్తాం: మంత్రి పొన్నం
రైతు భరోసా ఎగ్గొట్టారంటూ విపక్షాల విమర్శలు
స్పందించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం
రైతు భరోసా మొత్తాన్ని కూడా రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామన్న పొన్నం
కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడి

హైదరాబాద్,జనవరి, 05, తెలంగాణ పత్రిక : రైతు భరోసా పథకానికి మంగళం పాడారంటూ విపక్షాలు తీవ్ర విమ ర్శలుచేస్తున్న వేళ,మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రంలో రైతు భరోసా అందిస్తున్నామని ప్రకటిం చారు. అంతేకాకుండా, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతు భరోసా నగదును పెంచామని పొన్నం వివరించారు. ఇక, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరుగుతోందని, ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని మంత్రి పొన్నం చెప్పారు.



## కుప్పకూలిన తీర రక్షక దళ హెలికాప్టర్

గాంధీనగర్,జనవరి, 05 : భారత తీర రక్షక దళం (ఐసిజి)కి చెందిన హెలికాప్టర్ ఆదివారం మధ్యాహ్నం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సిబ్బంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 12.10 నిమిషాలకు ఈ ప్రమాదం జరిగిందని పోర్‌బందర్ ఎస్‌పి తెలిపారు. వివరాల ప్రకారం.. ముగ్గురు సిబ్బందితో ప్రయాణిస్తున్న ఐసిజికి చెందిన అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఎఎల్‌హెచ్) గుజరాత్‌లోని పోర్‌బందర్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా కూలిపోయింది. తీవ్రగాయాలైన సిబ్బందిని పోర్‌బందర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వారు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు ఎందుకు: డీకే అరుణ




మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు...
ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?: డీకే అరుణ
ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్న
జిల్లా కోసం తన తండ్రి, సోదరుడు ప్రాణాలు అర్పించారని వెల్లడి

హైదరాబాద్,జనవరి, 05,తెలంగాణ పత్రిక : పాలమూరు ప్రాజెక్టుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తున్నామని బీజేపీ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏము ందని ప్రశ్నించారు. కావాలంటే, నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులకు జైపాల్ రెడ్డి పేరు పెట్టుకోవాలని సూచించారు. "పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు. చిట్టెం నర్సిరెడ్డి పేరు ప్రభుత్వానికి గుర్తుకురాలేదా? సీఎం రేవంత్ రెడ్డికి చరిత్ర తెలియక పోయినా, మా నాన్న సేవలు సీనియర్ మంత్రులకుగుర్తులేవా?జిల్లా కోసం మా నాన్న, సోదరుడు ప్రాణాలు అర్పించారు" అని డీకే అరుణ పేర్కొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో హైడ్రా కూల్చివేత షురూ

ఐదంతస్తుల భవనం కూల్చివేస్తున్న హైడ్రా
గతేడాదే యజమానికి నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసీ
ప్రధాన రహదారికి పక్కనే అక్రమంగా నిర్మించినట్లు తేల్చిన హైడ్రా
ఆదివారం ఉదయం బుల్డోజర్లతో బిల్డింగ్ కూల్చివేత షురూ



హైదరాబాద్,జనవరి, 05,తెలంగాణ పత్రిక : మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. శనివారం ఈ భవనాన్ని పరిశీలించిన హైడ్రా చీఫ్ రంగనాథ్, ఇతర అధికారులు.. ఆదివారం ఉదయం భారీ బుల్డోజర్లతో వచ్చి కూల్చివేత పనులు ప్రారంభించారు. అయ్యప్ప సొసైటీ లోని 100 ఫీట్ రోడ్ కు ఆనుకుని ఉన్న ఈ భవనం అక్రమ కట్టడమని హైడ్రాతో పాటు హైకోర్టు కూడా ఇప్పటికే నిర్ధారించింది. బిల్డింగ్ యజమానికి గతేడాదే నోటీసులు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులు ఆదివారం ఉదయం బిల్డింగ్ కూల్చివేత పనులు మొదలు పెట్టారు. మరోవైపు, సోమవారం నుంచి హైడ్రాలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది.

## చిన్న నాగారంలో పోలీస్ అవగాహన..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 5:రోడ్డు భద్రతా నియమాలపై మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆదేశాల మేరకు పోలీసులు ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎ ఎస్ ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అన్నారు. వాహనదారులు పాదచారులు ప్రయాణం చేసే సమయంలో ఎడమవైపు వెళ్లాలని, రోడ్డు దాటే సమయంలో ఆగి రెండు వైపులా చూసి దాటాలని సూచించారు. బస్సులలో బడికి వెళ్లే పిల్లలను ఎక్కే అప్పుడు దిగే అప్పుడు దగ్గరుండి తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కొయ్యడి యాకాంతం గౌడ్,బైరు మల్లేశం, శ్రీనివాస్, కురిమెల సతీష్,రంజిత్,ప్రవీణ్,బత్తిని మురళీకృష్ణ,స్వాములు నాయిని నరేష్,ఉడుత అనిల్,పోలోజు శివ భత్తిపట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ గా సైదులు ప్రమాణస్వీకారం



మఠంపల్లి, జనవరి5,(తెలంగాణ పత్రిక)సూర్యాపేటజిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వెంచేసిఉన్న శ్రీవేణుగోపాల స్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా సింగారపు సైదులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు సభ్యులుగాకంచాల వీరారెడ్డి, ఉబ్బేపల్లి సైదులు, పుట్టపాకల మల్లేశ్వరి, ఐతగాని శివయ్య, నరగిరినాధుని రామకృష్ణమాచార్యులు వార్ల చే ఎండోమెంట్ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజునాయక్,మాజీ సర్పంచ్లు ఆధురి కిషోర్రెడ్డి, చిలకగురవయ్య,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ గుండెపంగు నాగుల మీరా, గంగసాని యల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొండేటి రాంరెడ్డి,మోడే లింగయ్య యాదవ్, మాలోతు నాగునాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన యువసేన ఫౌండేషన్



మఠంపల్లి, జనవరి5(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో కొంతమంది వృద్ధులకు ఆదివారం యువసేన ఫౌండేషన్ వారు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాం పాటి సందీప్ మాట్లాడుతూ ఈ శీతాకాలంలో కురిసే మంచు. చలికి వృద్ధులు చాలా ఇబ్బంది పడతారు కాబట్టి వారిని దృష్టిలో పెట్టుకొని మా వంతు సహాయంగా కొంతమందికి దుప్పట్లు పంపిణీ చేశాం. డబ్బు అధికారం దేనిలోని దొరకని ఆనందం ఇతరులకు సహాయం చేయడంలో ఉంటుందని మా ఫౌండేషన్ సభ్యులందరం భావించాం మా వంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూతోటి వారికి సహాయం అందిస్తామని మా యువత ముందుంటుందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వల్లపుదాస్ ఉపేందర్,గురవయ్య, జోష్, నాగరాజు,సాయి,సైదులు, నరసింహ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## లకావత్ గిరిబాబుని పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 5) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం మాచినేనిపేట లో వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తల్లి గారైన లకావత్ లక్ష్మి గారి కర్మ కు హాజరై, వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు & భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పరావు, వైరా నియోజకవర్గ నా యకులు ఎల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, చావా వెంకట రామారావు, భూక్యా సేవా, సతీష్,తదితరులు పాల్గొన్నారు...





# అల్లిపురం ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఎన్నిక



మఠంపల్లి, జనవరి5(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని అల్లిపురం గ్రామం నూతన ఎం ఆర్ పి ఎస్ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. ఇట్టి ఎన్నిక కార్యక్రమానికి ఎం ఎస్ పి హుజుర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి ప్రసాద్మాదిగ,మఠంపల్లి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అల్లిపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొత్తపల్లి గణేష్ మాదిగ,ఉపాధ్యక్షులుగా ఇంజమూరి నరేందర్మాదిగ , ప్రధాన కార్యదర్శిగా పాతకోటి వెంకటేశ్వర్లు మాదిగ , అధికార ప్రతినిధిగా చిన్నపంగు రాముమాదిగ ,కార్యదర్శిగా చిన్నపంగు నాగేశ్వర్రావుమాదిగ ,సాంస్కృతిక కార్యదర్శి చిన్నపంగు లాజర్మాదిగ ,సహాయ కార్యదర్శి ఇరుగు వినోద్మాదిగ ,ప్రచార కార్యదర్శి బుర్ర శాంతికుమార్మాదిగ కార్యవర్గ సభ్యులుగా ఇరుగు సన్నీమాదిగ , కొత్తపల్లి ప్రశాంత్మాదిగ , కడెం కనకయ్యమాదిగ , అమరారపు నరేష్మా దిగ,బుర్ర రాంబాబుమాదిగ లు ఎన్నికైనారు. ఈకార్యక్రమనికి అల్లిపురం గౌరవసలహాదారులు చడపంగు కోటేశ్వరరావుమాదిగ ,ప్రధానోపాధ్యాయులు బుర్ర వీరయ్యమాదిగ , చడపంగు గోపయ్యమాదిగ , ఆనందరావు మాదిగ , కొత్తపల్లి ఎల్లయ్య మాదిగ , ఆశీర్వాదం మాదిగ ,పెద్ద గోపయ్యమాదిగ,గిరిబాబు మాదిగ,సుధాకర్మాదిగ ,ఎల్లేష్ మాదిగ , రమేష్ మాదిగ,రాకేష్మాదిగ ,కృష్ణమాదిగ ,సిమోన్మాదిగ , మల్లేష్మాదిగ ,చరణ్ మాదిగ , నర్సింహారావుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ లెక్చరర్స్ క్యాలెండర్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి) పాలిటెక్నిక్ లెక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు(పి ఎల్ ఏ) అజ్మీర శ్రీనివాస్ ఈరోజు ఆదివారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా ప్రభుత్వంలో పాలిటెక్నిక్ కళాశాలను నర్సంపేటకు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు, పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. నర్సంపేట మరియు చుట్టు పక్కల ప్రాంతంలోని యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి తెచ్చే లక్ష్యాన్ని, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి వివరించిన పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్.. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... పాలిటెక్నిక్ అసోసియేషన్ యొక్క చొరవను అభినందించి, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సాంకేతిక విద్య ప్రాధాన్యతను గుర్తిస్తామని. నర్సంపేటలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపన నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల పెంపు, మరియు ప్రాంతీయ సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రధాన పాత్ర తప్పక పోషిస్తుందని ఆశిస్తున్నానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరురు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, తదితరులు పాల్గొన్నారు..

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పొనుగోటి రంగా



మునగాల – ప్రతినిధి, జనవరి 5, (తెలంగాణ పత్రిక)బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన పొనుగోటి రంగాను ఎంపిక చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నియామక పత్రాన్ని ఆర్. కృష్ణయ్య పొనుగోటి రంగాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి అందించాల్సిన సంక్షేమ ఫలాల కోసం బీసీ సంక్షేమ సంఘం అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో బీసీల అధికారమే లక్ష్యంగా మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహింస్తామన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రకారంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పొనుగోటి రంగాను అభినందించారు. అధ్యక్షుడు రంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు చెప్పారు. జిల్లాలో బీసీల అందరిని ఐక్యం చేసుకొని బీసీల సంక్షేమానికి ఉద్యమిస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన కృష్ణయ్య నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతనన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, బిసి యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ నాయకులు రాజేష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి 5 లక్ష డప్పుల వెయ్యి గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి. మడి పెల్లి శ్యాం బాబు మాదిగ ఎం ఎస్ పి.పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎం ఎస్ పి. మండల అధ్యక్షుడు యాసం. మహేష్ మాదిగ అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ మాహజన.సోషలిస్టు పార్టీ. ములుగు జిల్లా అధ్యక్షులు.మడిపల్లి శ్యాంబాబు మాదిగహాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల జనవరి 8 న . వెంకటాపురం మండల కేంద్రంలో మాదిగ కళాకారుల బస్సు యాత్ర ప్రారంభమై అవుతుంది కనుక వెంకటాపురం మండల మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున మాదిగలు మాదిగ కళాకారులు డప్పు కళాకారులు మాదిగ ఉపకులాలు హాజరై మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతుకుల లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం చేయడానికి లక్ష డబ్బులు వెయ్యి గొంతుకుల కవులు కళాకారులు మేధావులు ప్రజాసంఘాలు ఈ యుద్ధభేరి కార్యక్రమంలో ఇంటికొక డప్పు బయలుదేరాలని అన్నారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి ములుగు జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ ఎం ఎస్ పి ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు వాజేడు మండలాల ఇన్చార్జ్ వావిలాల స్వామి మాదిగలి ఎం ఎస్ పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాపురం మండల ఇన్చార్జి-వావిలాల సాంబశివరావు మాదిగ ఎమ్మార్పీఎస్ సీని యర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, కోగిల మల్లికార్జున్ మాదిగ, వేల్పుల మనోజ్ మాదిగ,చెన్నం నరేష్ మాదిగ, తిప్పనపల్లి రాంబాబు మాదిగ వావిలాల మోహన్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద రైతు మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

### గూడూరు మండల మాజీ సర్పంచ్, ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామ పంచాయతీ కి చెందిన, నిరుపేద రైతు సమ్మెట లోకేశ్వర్ గౌడ్ ఇటివల అప్పుల బాధతో, పొలం వద్దనే ఉరివేసుకుని మృతి చెందగా, విషయం తెలుసుకున్న గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ హుటా హుటిన వారి సహృహానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, తక్షణ సహాయముగా క్వింటా బియ్యము అందజేశారు. వారితో పాటుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమార స్వామి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, గోపగాని యాదగిరి, మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు గొడుగు వెంకన్న, నూకల శ్రీను, దూడ ఐలయ్య, బత్తుల నర్సయ్య, కొండ రమేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసర నాగస్వామి, మునేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ,"రెడ్డి బిజినెస్ గ్రూప్ నూతన డైరీ".



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 5):–రెడ్డి బిజినెస్ గ్రూప్ నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలోపాల్గొన్న పలువురు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆర్బిజి ఫౌండర్, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి జిల్లా అధ్యక్షులు, బీరెల్లి జాన్ రెడ్డి, దుబ్బాక వెంకట్ రెడ్డి, ఎలుగోటి టి అశోక్ రెడ్డి, మద్ది సత్యనారాయణ రెడ్డి,వరద రెడ్డి,రమేష్ రెడ్డి,రాజా రెడ్డి మరికొంతమంది పలువురు పాల్గొని ఈ రెడ్డి ఆవిష్కరణ డైరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందిపాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు ఇలాంటి ఆవిష్కరణ ప్రతి సంవత్సరం జరగాలని ప్రజలందరి మధ్యలో ఈ బిజినెస్ డైరీ నిలవాలని ఈ కార్యక్రమంలో బిజినెస్కు సంబంధించిన విషయాలు మరియు సంవత్సరం అంతా జరగబోయే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చిం చడం జరిగింది

## నిబద్ధతకు పట్టం - మిట్టపల్లి రమణ



తెలంగాణ పత్రిక ఖమ్మం:వైరా (జనవరి 5)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతకు పట్టం కట్టింది. ఎన్నో ఏళ్ళు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడైన తెలంగాణ రాష్ట్ర హస్తకళ చైర్మన్ కార్పొరేషన్ నాయుడు సత్యనారాయణ గౌడు కు పదవి వరించింది. దీనితో తన చిన్ననాటి మిత్రులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రైస్ మిల్ నిర్వాహకులైన మిట్టపల్లి రమణ సత్యనారాయణ ను ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించారు.

## దెందుకూరు కుటుంబానికి విశ్వబ్రాహ్మణ సంఘం అండ

### -మండల అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ చారి



తెలంగాణ పత్రిక ఖమ్మం తల్లాడ (జనవరి 5) తల్లాడ నారాయణ పురం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సోదరి దెందుకూరు ధనలక్ష్మి ఆదివారం మృతి చెందారు ఈ ఇట్టి విషయం తెలుసుకున్న తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు దెందుకూరి ధనలక్ష్మికి నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త నాగేశ్వరావుకు కమిటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విశ్వబ్రాహ్మణ తల్లాడ మండల అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ, ఉపాధ్యక్షులు ఐ రవి,గౌరవ అధ్యక్షులు రుద్రాక్ష బ్రహ్మం, గౌరవ సలహాదారులు సీతారామయ్య, తదితరుల విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## మండల కో ఆప్షన్ సభ్యులు కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న తుళ్లూరి బ్రహ్మయ్య



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 5) అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు మండల కో ఆప్షన్ సభ్యుల ఫోరం జిల్లా అధ్యక్షులు –కధీర్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని వధు –వరులను ఆశీర్వాదించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మహిళా నాయకులు పోలేబోయిన శ్రీవాణి,మణుగూరు వైస్ ఎంపీపీ KV రావు, అశ్వాపురం మండల నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్,వలబోజు మురళీకృష్ణ, మహిళా నాయకురాలు మోర్చినేని చంద్రకళ,నియోజకవర్గ కాంగ్రెస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మల్లెం కరణ్,యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు భూక్యా సాయికిరణ్, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఐఫోన్ బాధితునికి అప్పగించిన పోలీసులు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి (ములుగు), జనవరి 05, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి తన ఐఫోన్ డిసెంబర్ 13వ తేదీన ములుగులో పోగొట్టుకున్నాడు. తన ఫోన్ పోగొట్టుకున్నానని బాధితుడు శ్రీకాంత్ ములుగు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును సిఈఐఆర్ ఫోర్టల్ లో అప్లై చేయగా ఆదివారం గుర్తుతెలియని వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు ములుగు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఐఫోన్ శ్రీకాంత్ కు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## సంపాదకీయం

### ప్రపంచ 'పెట్టుబడిదారీ' లాభాపేక్ష మానవాళికి వినాశకరం..!

ఇప్పుడు సమస్య పునరుత్పాదక ఇంధన ధరలు కాదు. అమెరికాలో చమురు, సహజ వాయువు, బొగ్గు ఆధారంగా ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ సంస్థలు మూత పెట్టడం. మానవ నాగరికత పెను ప్రమాదం అంచున ఉన్నప్పటికీ అమెరికా ఈ కంపెనీల ప్రయోజనాలు ఎలా కాపాడాలా అని చూస్తున్నది. మన దేశంలో సంప్రదాయ ఇంధన వనరుల పరిశ్రమలను యాథాతథంగా కొనసాగించడానికి కర్బన వాణిజ్యం, కర్బన సుంకాల పేరిట కొత్త నాటకం మొదలు పెట్టింది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను చారిత్రకంగా లెక్కించడం కాకుండా తాజా ఉద్గారాలను ప్రాతిపదికగా తీసుకోవడం అంటే అది వర్ధమాన దేశాల ప్రయోజనాలను దెబ్బ తీయడమే. ప్రస్తుత వాతావరణ సంక్షోభానికి కారణమైన ధనిక దేశాలు తమ బాధ్యత నుండి తప్పించుకోవడమే. 'కాప్' 29 సదస్సు కనీసం కూనిరాగంగా కూడా ముగియ లేదు. 'కాప్' 28 సదస్సు అనంతరం శిలాజ ఇంధనాల శకానికి స్వస్తి పలుకుదామని ప్రకటించారు. వాతావరణ మార్పులు, పేదరికం–జమిలి ప్రమాదాలను ఎదుర్కొంటున్న వర్ధమాన దేశాలకు భూరి సాయం అందిస్తామని వాగ్దానం చేసిన ధనిక దేశాలు ఆ వాగ్దానాల నుండి వెనకడుగు వేశాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని–ముఖ్యంగా చమురు, సహజ వాయువులను క్రమబద్ధంగా ఉపసంహరించుకోవడం గురించి నిర్దిష్టమైన హామీ ఏదీ ప్రకటించకపోగా వర్ధమాన దేశాలకు వాణిజ్య, వాణిజ్యేతర రూపాల్లో 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అవసరం ఉండగా కేవలం 300 కోట్ల డాలర్ల సాయం అదీ 2033 నాటికి అందిస్తామని ప్రకటించాయి. వర్ధమాన దేశాలకు అవసరమైన 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని ఒక 'పవిత్రమైన ఆకాంక్ష'ను వెలిబుచ్చడంతో సరిపెట్టాయి. వాతావరణ మార్పులు, పేదరికం ప్రమాదాలను ఎదుర్కొంటున్న పేద దేశాలకైనా ఒకింత ఆర్థిక సాయం ప్రకటించలేదు. ధనిక దేశాలు ప్రకటించిన 300 కోట్ల డాలర్ల సాయంలో అప్పులు, వాణిజ్య రుణాలు ఉన్నాయి. అంటే 'హరిత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు ఇచ్చే' పేరిట వర్ధమాన దేశాల మౌలిక సౌకర్యాల వ్యవస్థను ధనిక దేశాలు కబళించేందుకు చూస్తున్నాయి. ఇది నయా వలస దోపిడీ సాగించడానికి వేసిన ఎత్తుగడ తప్ప వేరొకటి కాదు. ధనిక దేశాలు ఇవ్వజూపుతున్న 'సాయం'లో కర్బన మార్కెట్ల వాణిజ్యం కూడా ఒకటి. ఇది సార్వభౌమ దేశాల ప్రజలను మోసగించడం మినహా మరొకటి కాదు. కర్బన మార్కెట్ల వాణిజ్యం ద్వారా ఆ యా దేశాల ఉద్గారాలను తగ్గించడం సాధ్యం కానే కాదు. వాతావరణ మార్పులను అరికట్టే పేరిట ధనిక దేశాలు, వాటి బహుళజాతి సంస్థలు కపట నాటకం ఆడుతున్నాయి. ఇంధన రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళలో ప్రధానమైన విద్యుత్ రంగ పరిణామాల వరకే నేను ఈ వ్యాసంలో పరిమితం అవుతాను. రవాణా రంగంలో మార్కెట్ శక్తులు అత్యంత నాటకీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, అమ్మకాల వైపు మొగ్గాయి. వ్యవసాయం, పరిశ్రమల రంగాలలో విద్యుత్ అవసరాలు ఎంత కీలకమో అందరికీ తెలిసినదే. ఇప్పుడు నేనా విషయాల లోతుల్లోకి వెళ్లడం లేదు. 18వ శతాబ్దం మధ్య కాలం నుండి పరిశ్రమలకు, గృహావసరాలకు విద్యుత్ వినియోగం మొదలు కావడంతో వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరగసాగాయి. అలాగే రవాణా రంగంలో కార్లు, బస్సులు, లారీలకు పెట్రోలు, డీజిల్ వినియోగం పెరగడం, రైళ్లు నడిపేందుకు ఆవిరి/బొగ్గు వినియోగం పెరగడంతో భూగోళ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. 1980వ దశకానికి వచ్చేసరికి వాతావరణ మార్పులకు సంబంధించిన శాస్త్రీయమైన అధ్యయనం, గణాంకాలు అందుబాటులోకి వచ్చాయి. చమురు, సహజ వాయువుల వెలికితీత వ్యాపారంలో ఉన్న బడా కార్పొరేషన్లకుఅవి వాతావరణంలోకి ఏ మేరకు గ్రీన్‌హౌస్ వాయువులకు (కర్బన ఉద్గారాలకు) కారణభూతం అవుతున్నాయో తెలిసికూడా వాటిని అరికట్టే మార్గాల మీద దృష్టి పెట్టలేదు. పైపెచ్చు వాతావరణ మార్పులు అనేవి నిరాధార అంచనాలను ప్రచారం చేసే, కొట్టి పారేసే సంస్థలకు, వ్యక్తులకు నిధులు సమకూర్చి మరీ ప్రచారానికి ఊతం ఇచ్చాయి. మానవ నాగరికతకు వినాశనం దాపురించినా సరే ఈ సంస్థలకు తాము గడించే లాభాలే ముఖ్యం అయిపోయాయి. శిలాజ ఇంధనాల ప్లాంట్లకన్నా పునరుత్పాదక ఇంధన తయారీ పాంట్ల పెట్టుబడి, నిర్వహణ వ్యయాలు తక్కువ కావడంతో ఒక్కసారిగా పరిస్థితులు తిరగబడ్డాయి. వాస్తవానికి పునరుత్పాదక ఇంధనానికి సూర్యుని వేడిమి, సహజంగా వీచే గాలి ప్రధాన వనరులు కావడంతో ఈ ప్లాంట్ల నిర్వహణకు అయ్యే వ్యయం సున్నా. శిలాజ ఇంధనాల ఉత్పత్తి కేంద్రాల పెట్టుబడి వ్యయాలను కార్పొరేషన్లు ఏనాడో తిరిగి రాబట్టుకున్నాయి. ఈ ప్లాంట్ల నుండి సరఫరా అయ్యే విద్యుత్ కోసం మనం చెల్లిస్తున్న చార్జీలు కేవలం ప్లాంట్ల ఇంధన ఖర్చులే. గాలి వీచని రోజున, సూర్యుడు వెలుగు ఇవ్వని రోజున మనకు ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం పడుతుంది. పవన, సౌర విద్యుత్‌లు అందుబాటులో లేని సమయాల్లో పవర్‌గ్రిడ్‌ల నుండి మనకు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడడానికి అవసరమైన విద్యుత్ నిల్వ కేంద్రాలను మనం ఇప్పటికీ రూపొందించుకోలేదు. అయినా ఈ సమస్యను కూడా సాంకేతికంగా అధిగమించాం. 'పంప్డ్ స్టోరేజి' బ్యాటరీ పని తీరుకు సమానమైనది. 'పురూలియా' పవర్ గ్రిడ్‌లో మనకు ఈ సౌకర్యం ఉన్నది కాబట్టి సమస్యకు పరిష్కారం దొరికినట్లే. ఇందుకోసం 'గ్రిడ్'ల స్థాయిలో భారీ ఎలక్ట్రికల్ బ్యాటరీల అవసరం కూడా ఉండదు. శిలాజ ఇంధన వినియోగం నుండి పునరుత్పాదక ఇంధన వినియోగం వైపు మళ్లడానికి మనకు కావల్సినదల్లా సౌర విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన ఫలకాలు, పవన విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన భారీ పంకాలు పరిశ్రమ స్థాయిలో ఉత్పత్తి చేసి నెలకొల్పుకోవడమే. తద్వారా మనం శిలాజ ఇంధనాల ప్లాంట్ల నుండి క్రమేపీ వైదొలగవచ్చు. గ్రిడ్‌ల మీద ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి మనం విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తే ఇంధన సంబంధిత కర్బన ఉద్గారాలను 40 శాతం తగ్గించవచ్చు. గత పదేళ్ళుగా సౌర, పవన విద్యుత్ ఉద్పాదనలను గ్రిడ్‌లతో అనుసంధానించడం పెరిగింది. దానితో బొగ్గు, సహజ వాయువు, చమురు ఉపయోగించి ఉత్పత్తి చేసే ఒక కిలో వాట్ వ్యయం కన్నా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయం చాలా స్వల్పంగా లెక్క తేలింది. 2023లో గ్రిడ్‌ల సామర్థ్యం పెంపు మూలంగా మనకు శిలాజ ఇంధనాల వినియోగం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం లేకుండా పోయింది. ప్రపంచ వ్యాప్తంగా సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు పెరిగాయి. ప్రపంచ జనాభాలో 3/4వ వంతు జనాభా నివసిస్తున్న దేశాలకు ఇది ప్రయోజనకరం. ఈ దిశగా చైనా చేపట్టిన కృషిని శ్లాఘిస్తూ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన వ్యాసం చదివితే ఈ పత్రిక చైనా అభిమాన సంఘంలో చేరిపోయిందా అన్న అనుమానం రాకమానదు. "2023లో చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 425 గిగావాట్‌ల సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు స్థాపించారు. చైనా ఒక్కటే 263 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలు స్థాపిస్తే మిగిలిన ప్రపంచ దేశాలన్నీ కలిసి 162 గిగావాట్‌ల సామర్థ్యం గల ఉత్పత్తి కేంద్రాలను స్థాపించాయి.

# దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం

## రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది

- దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం
- గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ
- రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కండ్లలో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దు:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర మండలం తెలంగాణ పత్రిక జనవరి 5: గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని మారుతికంగా దివాలా తీయించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ముంచిన రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , చొప్పదండి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒడ్నాల యగ్నేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య , బుర్గు గంగన్న, రోమాల రమేష్, కొల్లిపాక స్వామి,పడ్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, బట్టు లక్ష్మీనారాయణ,కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, మేర్గ కొండయ్య, అట్లా శేఖర్ రెడ్డి, పడతపల్లి కిషన్, బైరి సంపత్ , రుద్ర మల్లేశం, చందు, కరుణాకర్ ,మధు, సతీష్ , మంత్రిలత, కొల ప్రభాకర్,,వేముల అంజి, మంత్రి మహేందర్ ,కుమార్,నవిన్, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై, ,జిసిసి హమాలీ కార్మికులకు, పెంచిన ఎగుమతి, దిగుమతి చార్జీల, జీవో, ను వెంటనే విడుదల చేయాలి.

### ఏఐటియుసి



ఏటూరునాగారం జనవరి05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: సివిల్ సప్లై,జిసిసి హమాలీ కార్మికులు, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక నిరహార దీక్షలు, నాలుగవ రోజుకు చేరిన సందర్భంగా, ములుగు జిల్లా ఏటూరునాగారం ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ వద్ద ,సమ్మెలో పాల్గొన్న సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గుంపెల్లి మునీశ్వర్ , మరియు, ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి చెడు పేరు తేవడం లో, సివిల్ సప్లై కార్పోరేషన్ స్టేట్ కమీషనర్ ముందు వరుసలో ఉన్నారు అన్నారు, చట్ట ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చినా, కమీషనర్ ఏమాత్రం పట్టించుకోని కారణంగా, తప్పని సరి పరిస్థితుల్లో, సమ్మె చేయవలసి వస్తుంది అన్నారు, కనుక ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, భేషజాలకు పోకుండా, ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచవలసిన, ఎగుమతి, దిగుమతి చార్జీలను పెంచాలని,,రూ,,26/–గా ఉన్నచార్జీలను రూ,,29/–కి,పెంచారు కానీ జీవో విడుదల చేయలేదు, కనుక వెంటనే జీవో విడుదల చేయాలని, పెంచిన నాటి నుండి ఏరియర్స్ తో సహ చెల్లించాలని డిమాండ్ చేశారు, అలాగే బోనస్ రూ,7500, నుండి రూ, 10 వేల కు పెంచాలని,కుట్టు కూలీ రూ,,1200/–,ల నుండి రూ,,1500/–,లకు పెంచాలని,మహిలా కార్మికులకు రూ,6000/–, నుండి రూ 10 వేల కు పెంచాలని,ఇ ఎస్ ఐ, కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని మండల పాయింట్ల లో 10వేల టన్నుల గోధాంలు స్వంతంగా నిర్మించాలని డిమాండ్ చేశారు అలాగే సమస్యలు వెంటనే పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని కోరారు, తద్వారా పేద,దిగువ మధ్యతరగతి ప్రజలకు విధ్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాలకు,హాస్టల్లకు సత్వర సరఫరా జరిగే విధంగా ప్రభుత్వం క్రుషి చేయాలని కోరారు ఈ ధీక్షలలో పాల్గొన్నవారు,వెల్దండి కొమురయ్య, ధానం భిక్షపతి,ఎమ్, కుమార్ ,గాడిచర్ల బాబు,అక్కినపెల్లి రవి,పావుశెట్టి శ్రీధర్,బొద్దుల రాజు, సురేష్, శ్రీనివాస్,వెల్దండి రమేష్.

## మాంజా దారం పతంగులకు విక్రయించకూడదు

### కోడిపందాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి. ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్.

ఏటూరునాగారం జనవరి05 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిన్నారులు యువత ఎక్కువగా పతంగులు ఎగరవేస్తూ ఆనందోత్సవాలు జరుపుకోవడం అనేది సంక్రాంతి పండగ సాంప్రదాయంగా ప్రతి ఒక్కరు భావిస్తారు. పిల్లలు యువత కేరింతలు వేస్తూ కాళీ ప్రదేశాలలో ఎత్తైన భవంతుల మీద పతంగులు గాలిలో ఎగురవేస్తూ ఉంటారు . ఈ సందర్భాలలో ప్రమాదకరమైన మాంజా దారం పతంగులకు కట్టి ఎగురవేయడం ద్వారా ప్రమాదా లు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఇట్టి ప్రమాదకరమైన దారాన్ని వ్యాపారస్తులు ఎవరు కూడా విక్రయించకూడదని. ఇట్టి దారాన్ని ఎవరు కూడా పతంగులకుఉపయోగించకూడదని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో చట్ట వ్యతిరేకమైన కోడి పందాలు. బెట్టింగ్. నిర్వహించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కోడిపందాల నిర్వహణ రహస్య ప్రదేశాలలో నిర్వహించినట్లయితే ఆయా గ్రామీణ ప్రాంత ప్రజలు తమకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా శాంతియుత వాతావరణం లో ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఎలాంటి అల్లర్లు సృష్టించిన చట్టా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్డుకు అడ్డంగా ప్రమాదకరంగా మారిన బావి



గంగాధర మండలం తెలంగాణ పత్రిక జనవరి 5: గర్షకుర్తి నుండి కాసారం మీదుగా గంగాధర కు వెళ్లే రోడ్డువెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న బావి ,రోడ్డును రింగుల మార్చిన కాంట్రాక్టర్ చూసి చూడని అధికారులు వల్ల ప్రమాదంలో పడే ప్రజలు , బావి దగ్గర వెడల్పు ఎక్కువ ఉండాలని,బావి చుట్టూ ప్రహరీ గోడ ఎత్తుగా పెట్టాలి ప్రతి వాహనదారుడు, ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# హెల్మెట్ ధరించే మోటార్ సైకిల్ వాహనాలను నడపాలి

### - జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రమాదాల నివారణపై అవగాహన - పోలీస్ కళాబృందం కనువిప్పు కార్యక్రమం ద్వారా అవగాహన:ములుగు ఎస్ఐ విజయ్ కుమార్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి (ములుగు), జనవరి 05, (తెలంగాణ పత్రిక): ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే వాహనాలు నడపాలని గజ్వేల్ నియోజకవర్గం ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజలను చైతన్య పరిచేందుకు పోలీస్ కళాబృందం వారిచే ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు గ్రామంలో శనివారం రాత్రి కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులకు రూమ్ రెంట్ ఇచ్చేటప్పుడు వారి యొక్క పూర్తి వివరాలతో కూడిన ఆధార్ కార్డు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాన్ని డ్రైవ్ చేయాలని, చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయని, ఒక రోడ్డు ప్ర మాదం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా మానసికంగా కృంగదీస్తుందని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలని, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని, పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు తదితర విషయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు కనకయ్య, ప్రకాష్ హరి ప్రసాద్, బిక్షపతి, నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏఎస్ఐలు మధుసూదన్, అండాలు, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువతీ యువకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది..

### కుమారులు మహేందర్ దిలీప్ యాలాద్రి.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 5: తల్లిదండ్రుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని కుమారులు భావోద్వేగానికి గురయ్యారు. మండల కేంద్రం ఇనుగుర్తిలో ఆదివారం లింగాల ఎల్ల భాయి–వీరయ్య దంపతుల ఎనిమిదవ వర్ధంతి కుమారులు మహేందర్ దిలీప్ యాలాద్రిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాతృ పితృదేవతల కంటే ప్రపంచంలో గొప్పదేదీ లేదన్నారు. కార్యక్రమంలో పి. సంజీవరెడ్డి,హరిచంద్,బి చంద్రయ్య,ఎమ్ శ్యామ్,వి మధు,ఎన్ శ్రీనివాస్,పి వెంకన్న, పప్పుల వెంకన్న 108, కే నవీన్,వి,స్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యను నిరాకరించిన మనువాద ఆధిపత్యం పై తిరగబడిన స్త్రీ మూర్తులు

### - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన



దుబ్బాక ప్రతినిధి, జనవరి05(తెలంగాణ పత్రిక):తొలితరం స్త్రీమూర్తులైన తొలి మహిళ ఉపాధ్యాయు రాలు సావిత్రి బాయిపూలే, తొలి దళిత మహిళ రచయిత ముక్తా సాల్వే, జ్ఞాన కిరణం ఫాతిమా షెక్ లైన మహనీయుల త్యాగలతోనే స్త్రీ విముక్తికి బాటలు పడ్డాయని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. ఆదివారం డిబిఎఫ్ అధ్వర్యంలో సితాఫల్ మండి లోని అంబేద్కర్ విగ్రహనికి ఏడవవారం జ్ఞానమాల వేశారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ జనవరి మాసంలో తొలితరం స్త్రీ మూర్తులైన సావిత్రి బాయి పూలే, ముక్తి సాల్వె, ఫాతిమ షెక్ ల జయంతోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. దళిత,మహిళలకు బహుజనులకు విద్యను నిరాకరించిన మనువాద అధిపత్యంపై తిరగబడి పాఠశాలలు ఏర్పాటు చెసి చదువును అందించారన్నారు. మహిళలు సమానత్వం కోసం మహనీయుల బాటలో పయాణించాలన్నారు. డిబిఎఫ్ మహిళ గృహ కార్మిక సంఘం నేతలు చీకొటి సుజాత, పరమేశ్వరి, శశికళ, రమ, స్వాతి, చిత్ర, తదితరులు పాల్గొన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడిని అవమానపర్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి,జనవరి05(తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం మండలం పహడిషరిఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు దళితుడైన రాములు పై దాడి చేసి కాళ్ళు మొక్కించుకొని అవమానపరిచిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.ఆదివారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ సర్కిల్ లో దళిత ప్రధానొపాధ్యాయుడు రాములు సార్ పై దాడి చేసి అవమానపర్చిన అయ్యప్ప స్వాములను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతు పాఠశాలలో మత విశ్వాస కార్యక్రమాలు నిర్వహించకుండా ఎపి ప్రభుత్వం వలె తెలంగాణ ప్రభుత్వం సైతం జిఒ తీసుకరావాలన్నారు.గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దళితుడైన రాములు పై మతోన్మాద మూకలు అయ్యప్పస్వాముల, ముసుగులో పథకం ప్రకారం ఉద్దేశపూర్వకంగా దాడి చేసి బెదిరింపులకు పాల్పడి అయ్యప్ప స్వాముల కాళ్ళను టిచర్ తో మొక్కించుకొని, క్షమాపణ చేప్పించి అవమానపరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.2024 డిసెంబర్ 21న విద్యార్థులను లెక్కలు అప్ప చెప్పాలని అడిగిన పాపానికి, సరిగా లెక్కలు చెప్పనందుకు విద్యార్థిని పక్కకు నిలబెట్టిన%శీ%దుకు ప్రతిగా, కాలితో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని తన్నాడనే దుష్ప్రచారం చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి డిసెంబరు 23వ తేదీ వరకు ఒక ముఠాను సమీకరించి,పథకం ప్రకారం ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి, ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుంద న్నారు. అంతే కాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్థితల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, లేకుండా హిందుత్వ సంఘాలు, స్వాములు అనే వాళ్ళు ఈ విషయా న్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని కొట్టడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేక మైనదని అవమానీయమైనదన్నారు. విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూఢ విశ్వాసాలకు బానిసగా మారి, శిరస్సు వంచడం, కాళ్ళను మొక్కడం వంటి మూఢన మ్మకాల తదితర పనులు చేయకూ డదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం కుట్రపూరితంగా పథకం, ప్రకారం దాడిగా పరిగణించాలన్నారు. దాడిలో పాల్గొన్న నిందితులపై నమోదైన(ఎఫ్ఐఅర్ నంబర్ 682/2024,తేది 29-12-2024 ) కేసులో నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పాఠ శాలలు శాస్త్రీయ భావనలను పెంపొందించాలని, ప్రధానంగా విద్యార్థులలో, సమాజంలో, శాస్త్రీయ భావనలని, ఆలోచన పెంపొందించాలి. పాఠశాలలో ఎలాంటి మత విశ్వాస కార్య కాలపాలు చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చెస్తున్న జివొ ను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతన జిఓ తీసుకవచ్చి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో మత విశ్వాస, విద్వేష కార్యక్రమాలను అరికట్టాలన్నారు.ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, డిబిఎఫ్ నాయకులు ఉమక్క, బన్నమ్మ, శారద, చిత్రా, చంద్రకళ, పి.మహేశ్, హెమ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



వీర్నపల్లి తెలంగాణ పత్రిక జనవరి 05:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి హాజరయ్యారు అనంతరం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల కేంద్రానికి ఒక అంబులెన్సు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. మారుమూల మండలానికి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే కేటీఆర్ మండల కేంద్రానికి ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయలేదని అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలో మరికొద్ది రోజుల్లో ప్రభుత్వ ఆస్పిటల్ నిర్మించే వరకు కిరాయికి తీసుకొని హాస్పిటల్ నడిపించనున్నట్లు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు మాకు మాట్లాడరాదా సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయి కాబట్టే మేము అలా మాట్లాడమని అన్నారు. అధికారంలోఉన్న లేకున్నా నెల రెండు నెలలకు ఒకసారి వచ్చి చూసుకోవడం కాదు ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ,ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ ,డైరెక్టర్లు చంద్రమౌళి, తుడుం రవీందర్ ,నందగిరి శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్ ,గజన్ లాల్ ,కాంతయ్య ,దేశరాజు కుమార్, మాజీ సర్పంచ్ దినకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్, మందపెల్లి రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు రాకేష్ గౌడ్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల గ్రంథాలయంలో విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి



జనవరి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం: జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేసిన కరీంనగర్-మెదక్- నిజామాబాద్- అదిలాబాద్ పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థిమదనం గంగాధర్ డి.ఎస్.పి (వి ఆర్ ఎస్) జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయమును సందర్శించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియజేసారు.తను చిన్ననాటి నుండి తినడానికి తిండిలేక ఉండడానికి ఇల్లులేక బాల్యములో జరిగిన సంఘటనలు గుర్తు చేసారు.విద్య వినయేనవర్ధతే సృజనత్మాకత ఉండాలి, అలా ఉంటే ఏదైనా సాధిస్తారు అని చెప్పారు.తనకు చట్ట సభలలో అవకా శమివ్వాలని కోరారు.మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గుర్తు చేయడం జరిగింది.విధాత హాస్పిటల్ మేనేజ్మెంట్ నామ్ శంకర్,శనిగరపు. మహేష్,కల్లెం లక్ష్మణ్,దేవరాజం తదితరులు పాల్గొన్నారు.


# రైతు భరోసాను రైతు గుండె కోతగా మార్చారు

## తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాష



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, జనవరి 05, (తెలంగాణ పత్రిక):రైతుబంధు కింద ఇచ్చే పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా అన్నారు. ఆదివారం ఆయన గజ్వేల్ లో విలకాలతో మాట్లాడుతూ ఎన్నికల సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "ఇప్పుడైతే పది వేలు, మాకు ఓటేస్తే పదిహేను వేలు ఇస్తం" అని ఊరించిందని తెలిపారు. అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని ఆరోపించారు. ఇప్పుడు గద్దల్లాగా మారి రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ నిర్ణయంతో రైతుల ఆశలను అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసానుయాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్గానే మిగిలిపోయిందని మండిపడ్డారు. పంటల బీమా కూడా పత్తా లేకుండా పోయిందని జుబేర్ పాషా పేర్కొన్నారు.

# దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల



పత్రిక ప్రకటన

(06-01-2025) telanganams.cgg.gov.in

1-04-2025

PRINCIPAL
PM SHRI T.G. Model School & Jr. College

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో2025-2026 విద్య సంవత్సర ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేశారని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల దమ్మన్నపేట ప్రిన్సిపల్ ఎ శ్రీలత పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తు దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో 6 తరగతిలో 100 విద్యార్థులు ప్రవేశం పొందే అవకాశం 7 వ తరగతిలో 82 మంది 8వ తరగతిలో94 మంది 9వ తరగతిలో 85 మంది10వ తరగతిలో 76 మంది విద్యార్థులకు ఖాళీలు ఉన్నాయని తెలియజేశారు ప్రవేశాలు పొందడానికి రేపటి నుండి ( 06 01 2025) అప్లై చేసుకోవచ్చు అని ప్రవేశ పరీక్ష 01 04 2025 ఆదివారం రోజున ఉంటుందని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు

# పేకాట స్థావరంపై దాడి

## - కోళ్ళ ఫారంలో ఆడుతున్న ఆరుగురి అరెస్టు పోలీసులు



సిద్దిపేట, జనవరి 05, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో కోళ్ల ఫారంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరం పై శనివారం రాత్రి సిద్దిపేట రూరల్ పోలీసులు, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక గ్రామ శివారులో కాశిరెడ్డి వెంకట్ రెడ్డికి చెందిన కోళ్ల ఫారం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం వచ్చిందన్నారు. ఈ సమాచారం మేరకు శనివారం రాత్రి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట రూరల్ పోలీసులు కోళ్ల ఫారంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న చింతమడక గ్రామస్తులు కుశ శ్రీనివాస్, పోచంపల్లి యాదగిరి, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, చైపాల దాసు,ఎర్రోళ్ల కనకయ్య, మహమ్మద్ బాబూమియా అనే వ్యక్తుల వద్ద రూ.10,060లు, ఆరు మొబైల్ ఫోన్లు, ఆరు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని,వారిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామన్నారు. గ్రామాలు, పట్టణాలలోని, ఫామ్ హౌస్ లు, ఇళ్ళు , బహిరంగ ప్రదేశాలు ఎక్కడైనా పేకాట, జూదం, మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిసినా, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉన్నా 8712667445, 8712667446, 8712667447 అనే నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# కన్నాపూర్ గ్రామంలో ఘనంగా ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు





జనవరి 05 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్:జగిత్యాల రూరల్ మండల కేంద్రంలో గల కన్నాపూర్ గ్రామం లో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నాపూర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఎస్సై పి బాబు ను సన్మానించిన గుర్రంబోడునూతన లిఫ్ట్ చైర్మన్



మఠంపల్లి, జనవరి 5,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి. బాబు ను ఆదివారం నూతనంగా ఎన్నికైన గుర్రబోడు లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ రామావత్ హనుమ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సై బాబు మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ రామారావు, మాజీ లిఫ్ట్ చైర్మన్ మూడవత్ మట్టపల్లి నాయక్, రమావత్ బన్యా నాయక్, కేతావత్ హోతిరాం నాయక్, మూడవత్ బాల నాయక్, ఎం .మోతిలాల్ నాయక్, రామావత్ నరసింహ నాయక్, ఆర్. మన్యా నాయక్, పార్వతీ రాము మాజీ వార్డ్ మెంబర్, ఎం. చందు నాయక్, రామ్ చందర్ నాయక్, ఎం రమేష్ ఎం శంకర్ నాగు నాయక్ ఆర్ నాగు నాయక్, మగ్యా నాయక్, ఆర్. శివ ,ఆర్.నాగు, ఎం మత్రు, ఎం మురారి, ఆర్. రామారావు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మునగాల - ప్రతినిధి, జనవరి 5, (తెలంగాణ పత్రిక):షరతులు లేకుండా రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని. ఇండ్లు భూమి లేని పేదలకు రూ 12 వెలు వెంటనే అమలు చేయాలని. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఇండ్లు లేని పేదలకు రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికి బిల్లులు రాలేదని ప్రభుత్వము వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని కోరినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీటిని వెంటనే అమలు చేయాలని రేషన్ కార్డులు గత పది సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేసిన పాపాన పోలేదు తక్షణమే అర్హువులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయగలరని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా జూలకంటి విజయలక్ష్మి బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి, వెంకన్న, ఉపేందర్, మల్లారెడ్డి, వెంకట కోటమ్మ, నాగయ్య, కృష్ణారెడ్డి, రమేష్, పాల్గొన్నారు.

# దేవాలయ చైర్మన్‌కు ఘన సన్మానం

మఠంపల్లి, జనవరి5,(తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సింగారపు సైదులుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు, మఠంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వెం కట రెడ్డి, యాతవాకిల్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసాని వెంకటాచారి, యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల అంజి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జక్కుల గురవయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుక



మల్లాపూర్: జనవరి 05 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ భరోసా





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు, కాంగ్రెస్ పార్టీ భరోసాగా నిలిచింది. ఇటీవల గ్రామానికి చెందిన అల్వాల రాంబాబు గుండెపోటుతో మృతి చెందగా, వారి కూతురు అల్వాల కృప పేరిట 25వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ బాండును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన బొడ్డు లింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం, క్వింటా బియ్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని. రాంబాబు కూతురు కృప పై చదువులకు పార్టీ సహాయ సహకారాలు అందజేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి పార్టీ అండదండగా ఉండి, పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ పూణెం యాకయ్య, బొల్లి సారయ్య మేరుగు మధు, జున్నూరు వెంకన్న, బత్తుల రామన్న, భూపతి శ్రీనివాస్, మేరెడ్డి సుమన్, ధారావత్ కీర్య, యాక చారి, దొనికల కుమారస్వామి, కారింగుల శ్రీనివాస్,బాదావత్ వీరన్న, బాదావత్ శ్రీను, మహమ్మద్ అలీ, గడ్డం హరికృష్ణ, దొనికెళ్ళ రమేష్, బుర్ర ఉపేందర్, ధోనికల నరేష్, మహమ్మద్ రఫీ, దొనికెళ్ళ శ్రీనివాస్, నల్లగొప్పుల ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





నస్పూర్, జనవరి 5 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని గూడెం ఎత్తిపోతల పథకం క్రింద యాసంగి పంట చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల చీఫ్ ఇంజనీర్ బద్రినారాయణ, డి.ఈ. దశరథం లతో కలిసి రైతు సంఘాల ప్రతినిధులు, రైతులతో యాసంగి పంటకు సాగునీటి విడుదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గూడెం ఎత్తిపోతల పథకం క్రింద యాసంగి పంట చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సాగునీటి విడుదలలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, నీటి వృధాను నివారించేందుకు రైతులు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ యాసంగి పంటకు గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల కేసే సాగునీటిని రైతులు క్రమశిక్షణతో వినియోగించుకోవాలని, నీటి వృధా అరికట్టేందుకు అవసరమైన మెళకువలను సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం సాగునీటిని విడుదల చేసేందుకు కార్యచరణ రూపొందించాలని, తదనుగుణంగా నీటిని విడుదల చేసే వివరాలను రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యచరణ ప్రకారం విడుదల చేసే నీటిని రైతులు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. యాసంగిలో గూడెం ఎత్తిపోతల పథకం క్రింద 69 వేల ఎకరాలు ఆయకట్టు సాగు అవుతుందని, దండేపల్లి, లక్షెట్టి పేట మండలాల పరిధిలో రెండున్నర రోజులు, హాజీపూర్ మండల పరిధిలో 2 రోజుల పాటు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని, ఈ నెల 5వ తేదీ నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ. ఈ. ఈ.లు జాకీర్, రాజేందర్, కీర్తి, సంబంధిత అధికారులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డల భవిష్యత్తే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు

## పెంచిన డైట్ చార్జీల మేరకు మెనూ పెడుతున్నారా లేదా పరిశీలించేందుకే పర్యటన



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 5.యాదాద్రి భువనగిరి జిల్లా: బీబీనగర్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బీబీనగర్ మండల కేంద్రం లో గల ప్రభుత్వ ఎస్సీ ,బీసీ గురుకుల బాలికల పాఠశాలలను సందర్శించి విధ్యార్థినులతో కలిసి బోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి గారు..బిడ్డల భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలి.. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాదు నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్ లోని ఎస్సీ, బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా పర్యటించారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. డైట్ చార్జీలు పెంచక ముందు, పెంచిన తర్వాత మెనూ లో వచ్చిన మార్పులు.. నా ణ్యత పాటిస్తున్నారా లేదా, శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్టోర్ రూమ్ను , తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం.. వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. బోధన, బోధ నేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని.. ఎదిగే సమయంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్టు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించింది అందులో భాగంగా తాను ఆదివారం బీబీనగర్ హాస్టల్‌ను సందర్శించినట్లు తెలి పారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

# పంచాయతీ సమరానికి సమాయత్తం!



కరీంనగర్,: గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితా రెడీ కాగా, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియ కూడా పూర్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించారు. తాజాగా పోటీ చేసే అభ్యర్థులకు కేటాయించాల్సిన గుర్తులు కూడా విడుదల కాగా, ఎన్నికల సామగ్రి సైతం జిల్లాకు చేరింది. జిల్లాల వారీగా ఎక్కడికక్కడే బ్యాలెట్ పేపర్లు ముద్రించుకోవాలని ఆదేశాలు రాగా, బ్యాలెట్ ముద్రణకు అవసరమైన ప్రత్యేక పేపర్ కూడా వచ్చింది. దీనిని స్ట్రాంగ్ రూమ్‌లో, మిగతా సామగ్రిని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో భద్రపరచడంతోపాటు ప్రింట్ చేసేందుకు ప్రెస్‌ల ఎంపిక కూడా పూర్తయింది. అయితే ముద్రణకు నిధులు విడుదల చేయకపోవడంతో ఆర్డర్లు ఇవ్వనట్టు తెలుస్తున్నది. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడం, ప్రత్యేకాధికారులకు పాలనపై పట్టులేకపోవడంతో గ్రామాలన్నీ అపరిశుభ్రతకు నెలవుగా మారాయనే విమర్శలను ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. రోజురోజుకూ ఇవి తీవ్రమవుతుండడం, గ్రామాల్లో వ్యతిరేకత పెరుగుతుండడం వెరసి సాధ్యమైనంత తొందరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో యంత్రాంగం ఏర్పాట్లలో వేగం పెంచినట్టు తెలుస్తున్నది. పంచాయతీ ఎన్నికలు విడుతల వారీగా నిర్వహించే అవకాశమున్నట్టు తెలుస్తుండగా, అందుకనుగుణంగానే అధికారులకు శిక్షణ శిబిరాలు కూడా ఏర్పాటు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. స్టేజ్1, స్టేజ్ 2 స్థాయి అధికారులను కూడా నియమించి, వారికి క్లస్టర్ల బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో క్లస్టర్‌లో ఆరు గ్రామ పంచాయతీలను చేర్చి, ఆయా జీపీల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి క్లస్టర్ అధికారులు నామినేషన్లు స్వీకరించేలా, గుర్తుల కేటాయింపు చేపట్టేలా శిక్షణ ఇవ్వనున్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం వీరి ఆధ్వర్యంలోనే పూర్తి చేసేలా ఆదేశాలు వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. క్లస్టర్ అధికారులుగా జిల్లా స్థాయి అధికారులను నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. వీరితో పాటు ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులను కూడా గుర్తించి, అవసరమైన శిక్షణ ఇవ్వనున్నారు. ఆయా పంచాయతీలకు సరిపడేలా బ్యాలెట్లు ముద్రించనుండగా, ఈసారి బ్యాలెట్‌లో అభ్యర్థుల గుర్తులతోపాటు 'నోటా'ను కూడా ముద్రించనున్నారు. పింక్, వైట్ కలర్ పేపర్‌పై మాత్రమే బ్యాలెట్‌లు ముద్రించాలని ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సిద్ధమవుతున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులు ఎంపిక చేయగా, పింక్ కలర్ పేపర్‌పై సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు, వైట్ కలర్ పేపర్‌పై వార్డు సభ్యుల గుర్తులు ముద్రించనున్నారు. నామినేషన్ల ప్రక్రియ మొదలయ్యే వరకు ముద్రణ పూర్తయ్యేలా ప్రింటర్లను ఆదేశించినట్లు సమాచారం.

# విద్యుత్ రంగం ప్రైవేటు పరం చేసేందుకు మోడీ సర్కార్ కుట్ర

## - ఈఈఐఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్
## - విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తే మెరుపు సమ్మె తప్పదు
## - టీజీ యూఇఇయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ డిమాండ్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 05 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ విధానాలతో విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి కూరుకు పోతున్నాయని.., వాటిని సాకుగా చూపి విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి మోడీ సర్కార్ ప్రయత్నాలు చేస్తుందని ఈఈఐఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్ ఆరోపించారు. టీజీ యూఈఈయూ రాష్ట్ర నాలుగవ మహాసభల రెండవ రోజు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుదీప్ దత్ మాట్లాడుతూ చండిఘర్, రాజస్థాన్ లో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేయుడానికి కేంద్రం ప్రయత్నించగా, వాటిని వ్యతిరేకిస్తున్నామని, ఉత్తరప్రదేశ్ లో 48 జిల్లాలలో ప్రైవేట్ సంస్థలకు విద్యుత్ రంగాన్ని అప్పగించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యుత్ ను ప్రవేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రీపెయిడ్ మీటర్స్ ను ప్రభుత్వం తీసుకువచ్చిందని... డబ్బులను ప్రైవేట్ సంస్థలతో వసూలు చేయిస్తుందని, తర్వాత విద్యుత్ సంస్థను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయని అన్నారు. వాటిని ఎదుర్కొనేందుకు మనమందరం ఐక్యంగా ఉండి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాత్ సంస్థలు నష్టాల్లో ఉన్నాయని వాటిని ప్రైవేట్ పరం చేస్తేనే బాగుంటుందన్న ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం రెండు యేండ్లలో పూర్తి చేయాల్సిన యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ను గత 7 సంవత్సరాలనుండి నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్లాంట్ లను సరైన సమయంలో నిర్మిస్తే బయట నుండి విద్యుత్ కొనుగోలు అవసరం ఉండదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి దారి వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రైవేట్ విద్యుత్ సంస్థలనుండి విద్యుత్ ని అధిక రేటులో కొనుగోలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రైవెట్ సంస్థల నుండి 6000 మెగా వాట్స్, సెంట్రల్ నుండి 3000 మెగా వాట్స్, ఛత్తీస్ ఘర్ రాష్ట్రం నుండి 1000 మేఘవాట్స్ విద్యుత్ నీకొనుగోలు చేస్తున్నారని అన్నారు. దశ, దిశ లేని ప్రభుత్వ పాలసీ వల్ల ప్రభుత్వ విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉన్నాయంటూ ప్రైవేట్ పరం చేయాలని చూస్తే తీవ్రంగా ప్రాతిఘటిస్తామన్నారు. టీజీ యూఈఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తే దేశవ్యాప్తంగా ఉన్న 25 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు మెరుపు సమ్మె చేయడానికి సిద్ధమవుతారని...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి ఆలోచనలు మానుకోవాలని సూచించారు. విద్యుత్ రంగంలో ఉద్యోగుల నియామకం జరగక ఉన్న ఉద్యోగులపై పని భారం పడి ఒత్తిడి పెరిగిందన్నారు. గత ప్రభుత్వం 20 వేల మందిని రెగ్యులర్ చేస్తామని చెప్పి ఆర్టిజన్ గా నామకరణం చేసి, తక్కువ వేతనాలకు పని చేయించుకుంటున్నారని, వారికి వేతనాలు పెంచాలని, అన్ మెన్ కార్మికులు సమానంగా విధులు నిర్వహిస్తున్న వేతనాలు తక్కువగా వచ్చి చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతిని అమలు చేస్తుందని, ప్రవేట్ పీస్ రేట్ వర్కర్లతో పని చేయించుకుంటుందని, వారిని కూడా రెగ్యులరైజ్ చేయాలని చెప్పారు. విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జిపిఎఫ్ ను అందించాలని, ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పాత పెన్షన్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని మహాసభలో తీర్మానం చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించడానికి చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, చండీగర్ లో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరణ చేయడానికి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో ఉన్న విద్యుత్ వినియోదారులకు ఒక్క యూనిట్ ను రూ 2.40 నుండి 4.50 ధరతో అందిస్తున్నారని, ప్రవేట్ పరమైతే ఒక యూనిట్ కి రూ 8 – 12 పెరిగే అవకాశం ఉందని, ఉచిత విద్యుత్ అంది అవకాశం లేదన్నారు. రాష్ట్రంలో 90 శాతం వ్యవసాయం బోర్ బావులపై ఆధారపడి జరుగుతుందని, ఇక్కడ ఉచిత విద్యుత్తు ఇవ్వకపోతే బోర్ బావులపై ఆధారపడి పని చేస్తున్న రైతులందరిపై భారం పడటంతో వ్యవసాయం సంక్షోభంలో పడుతుందని అన్నారు. ఉద్యోగులకు, ప్రజలకు, రైతులకు అందరికీ ప్రైవేటీకరణ జరిగితే నష్టమవుతుందన్నారు. సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో పనిచేస్తున్న వారందరం ఏకమై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన రాళ్ల బండి శశిధర్, యూనియన్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట మధు, యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి సధాకర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ర్యాకం అశోక్, నాయకులు నాగేందర్ రెడ్డి, రవికుమార్ గౌడ్, శ్రావణ్, గిరి గౌడ్, కనకరాజు, పరశురాములు, భూపతి రాజు, భాస్కర్ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.




# లంచగొండులపై యువత తిరుగుబాటు!

కరీంనగర్,:సమాజంలో అవినీతి జబ్బు మరింతగా పెరుగుతున్నది. ఏ పని చేయాలన్నా లంచం ఇవ్వనిదే ఫైలు కదపని పరిస్థితి ఉంటున్నది. కొంతమంది అధికారులు నీతి, నిజాయితీకి కట్టుబడి పని చేస్తున్నా.. మెజార్టీ అధికారులు మాత్రం పూర్తిగా బరితెగిస్తున్నారు. నిర్మొహమాటంగా డబ్బులు అడుగుతున్నారు. చివరకు చదువుకున్న యువతీ యువకులను కూడా వదలకుండా వసూలు చేస్తున్నారు. నిజానికి చదివిన చదువులకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక మెజార్టీ నిరుద్యోగులు కొన్నాళ్లుగా సాగుబాట పడుతున్నారు. డెయిరీ, కోళ్లఫారాలతోపాటు చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని, స్వయం ఉపాధి పొందుతున్నారు. ఇటువంటి వారిని ప్రోత్సహించి వెన్ను తట్టాల్సిన అధికారులు, ఆదిలోనే వారిని లంచాల కోసం జలగల్లా పీడిస్తున్నారు. దీంతో కడుపు మండుతున్న యువకులు.. సదరు అధికారులపై తిరుగుబాటు చేస్తున్నారు. అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయిస్తూ లంచగొండుల భరతం పడుతున్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 మందికిపైగా అధికారులు ఏసీబీకి చిక్కడం పెచ్చుమీరుతున్న అవినీతికి అద్దం పడుతున్నది. ఒక్క 2024లోనే 14 మందిని పట్టుకోవడం కలకలం రేపింది. అంటే దాదాపు నెలకు ఒక అధికారి పట్టుబడుతున్నారు. ఈ డాటాను నిశితంగా పరిశీలిస్తే.. అవినీతి అధికారులను పట్టించిన వారిలో దాదాపు 73 శాతం మంది యువకులే ఉన్నారు. ఉద్యోగాలు లేక ఉపాధి వెదుక్కుంటున్న యువతకు సహకరించాల్సింది పోయి, వారి పనులకు లంచాలు అడుగడం యువకులను తీవ్ర మనస్థాపానికి గురిచేస్తున్నది. అధికారుల వ్యవహార శైలితో విసిగిపోయి గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయించి పట్టిస్తున్నట్టు స్పష్టమవుతున్నది. నిజానికి ఏసీబీ అరెస్టు చేసిన తర్వాత లంచగొండులకు న్యాయస్థానం జైలు, జరిమానాలు విధిస్తున్నది. కొంత మందికి నాలుగేళ్ల జైలుతోపాటు భారీ జరిమానాలు విధించిన సందర్భాలు కోకోల్లలుగా ఉన్నాయి. అయితే శిక్షలు పడుతున్నా లంచగొండి అధికారుల తీరులో ఏ మాత్రం మార్పు రావడం లేదు. నాలుగేళ్లలో పట్టుబడిన కేసులను చూస్తే రెవెన్యూ, పోలీస్ శాఖలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. ప్రధానంగా రెవెన్యూ శాఖలో అవినీతి శ్రుతిమించుతున్నది. ఈ శాఖ పరంగా జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'ధరణి'ని తెచ్చింది. అధికారులకు రికార్డులను ఆధునీకరించే అవకాశం ఇచ్చింది. వివరాలన్నీ కరెక్టుగా ఉంటే ఏ పనైనా సరే నిర్ధారిత సమయంలో పూర్తి చేసే అవకాశమున్నది. కానీ, అధికారులే చాలా భూములకు సంబంధించి తప్పుడు వివరాలు నమోదు చేశారు. ఇదే అదునుగా కొందరు అధికారులు అడ్డదారులు తొక్కారు. క్షేత్రస్థాయి నుంచి నివేదిక తెప్పించి, బాధితులకు న్యాయం చేయాల్సిందిపోయి జలగల్లా లంచాలు గుంజుతు న్నారు. వేలకు వేలు ఇవ్వాలని నిర్భయంగా డిమాండ్ చేస్తున్నారు.

# జమ్మికుంట లో ఘోర రోడ్డు ప్రమాదం



హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణ శివారు లో అభిరామ్ బార్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఇద్దరు వ్యక్తులను వరంగల్ ఎంజీఎం కు తరలించారు. జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డే రాజయ్య అనే వ్యక్తితో పాటు పట్టణ పరిధిలోని దుర్గ కాలనీకి చెందిన సంపత్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం ఎక్స్ ఎల్ పై యూటర్న్ తీసుకునే క్రమంలో హుజురాబాద్ వైపు నుండి జమ్మికుంట వైపు వచ్చే కారు బలంగా ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాజయ్య కాలు విరగగా, సంపత్ తలకు బలమైన గాయాలు అయ్యాయి. బాధితుల బంధువులు 108 కు సమాచారం ఇవ్వడంతో, వెంటనే 108 ద్వారా హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం తరలించారు. కాగా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు జమ్మికుంట పట్టడానికి చెందిన ఓ వైద్యురాలు కారుగా గుర్తించడం జరిగింది.

# కార్యకర్త అరుణ మృతికి సిపిఐ నివాళి..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 5: మండల కేంద్రం నెల్లికుదురుకు చెందిన సిపిఐ పార్టీ కార్యకర్త గుండోజు అరుణ మృతి చెందింది. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి, నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి,సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న గౌడ్ లు ఆమె భౌతిక కాయాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కాగా అరుణ భర్త గుండోజు రమేష్ సిపిఐ సభ్యునిగా, మహబూబాబాద్ పార్టీ కార్యాలయంలో ఆఫీస్ బాయ్ గాఉంటున్నాడు.నాయకుల వెంట బైస స్వామి,పెరుగు కుమార్ నవీన్ రవి అనీష్ విజయ్ అనిల్ రమేష్ లు ఉన్నారు.

# వీరశైవుల 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5 ( తెలంగాణ పత్రిక ) కాప్రా వీరశైవుల 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వీరశైవులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రముఖులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, విజయ హైస్కూల్ కరస్పాండెంట్స్ కొప్పునూరు రాజేష్, కొప్పునూరు ప్రవీణ్, వీరశైవ పెద్దలు యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, శశి కుమార్, సమాజ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఉల్లెం బాలరాజ్, యావాపురం రవి, బండే గౌడ, శివానంద్, భీమశంకర్, గిరిజాపతి తదితరులు పాల్గొన్నారు.


# వడ్డీల బకాసురుడు వ్యాపారమంతా జీరోనే ?

- అధిక మొత్తంలో వడ్డీలను పీడిస్తున్న రసీదు ఇవ్వని వైనం
- పన్నులు లేని వ్యాపారాలని బకాసురుడు వద్దే ?
- కోట్ల రూపాయలు వ్యాపారం కొనసాగుతున్న ప్రభుత్వ పన్నుల ఎగవేత !
- ఆదాయపు పన్నులను సైతం కట్టని బకాసురుడు
- అంతా బాధితులే అంటూ జగన్నాటకం చూపిస్తున్న వైనం
- పెట్టుబడులు అంతా వ్యవసాయంపైనే బాధితులంతా గిరిజనులు
- ప్రభుత్వ శాఖలు దాడులు నిర్వహిస్తే నమ్మలేని నిజాలు వెలికితీత ?









అశ్వారావుపేట జనవరి 5 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొందరు గిరిజన ఇతరులు అక్రమ వ్యాపారాల కు నిలయంగా మార్చుకుంటున్నారు కొందరు వ్యవసాయం పెట్టుబడి పేరుతో కొందరు గిరిజనులకు సహాయం చేసి అధిక మొత్తంలో వడ్డీ కాసుల వసూలు చేస్తున్నారు వడ్డీలు కట్టను పరిస్థితుల్లో భూములను సైతం స్వాధీనం చేసుకునే పరిస్థితులు ఏజెన్సీలో లేకపోలేదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని రామన్నగూడెం సమీపంలో బడా బాబు సుమారు 100 కోట్ల రూపాయల అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ 1996 పేసా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో ఫారెస్ట్ యాక్టివ్ 2006 నిబంధనల ప్రకారం గిరిజన ఇతరులు ఎలాంటి వ్యాపారాలు గాని క్రైమ్ విక్రాయాలు కానీ చేయటం నిషేధితం అయినప్పటికీ మండల పరిధిలోని రామన్నగూడెం నారాయణపురం బచ్చు వారి గూడెం గుమ్మడపల్లి కన్నాయిగూడెం కంట్లం రెడ్డిగూడెం నందిపాడు కాకుండా ఆంధ్ర ప్రాంతాలైన సుమారు 10 గ్రామాల వరకు వందల కోట్ల రూపాయల వ్యాపారాన్ని యదేచుగా కొనసాగిస్తున్నారు ఇటువంటి వ్యాపారానికి ఎలాంటి ఆదాయ పనులు కానీ కట్టిన పాపాన లేదు ఇటువంటి బడా బాబుల వద్ద ప్రభుత్వం పన్నులు కట్టని వ్యాపారాలన్నీ తన వద్దనే యదేచ్ఛగా కొనసాగిస్తూ కోట్ల రూపాయలను కూడగట్టుకుంటున్న ఏ ఒక్క అధికారి సైతం నేటికీ దాడులు చేసిన సందర్భం లేదు దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ వైపు కొమ్ము కాయటమే ప్రధాన కారణం ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారికి లక్షల రూపాయల్లో పెట్టుబడులు పెట్టడం ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనుల వద్ద నుండి పీక్కు తినటం గత 20 సంవత్సరాల నుండి ఓ ఆనవాయితీగా వస్తుందని సాధింపబడిన గిరిజన బాధితులు కొందరు మీడియా ముఖంగా తెలపడం జరిగింది. వడ్డీ రూపంలో వారి వద్ద తీసుకోవడం జరుగుతుందని పంటలు పండి పంట చేతికి వచ్చే సమయానికి అంతా తానే అని క్రిమిసమహార మందులు ఎరువులు అందులో ఆంధ్ర నుంచి వివిధ కంపెనీల శాంపిల్ దిగుమతులను చేసుకొని తెలంగాణలో వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు అంటగట్టి గా కోట్ల రూపాయలను కూడగట్టుకుంటున్న ఏ శాఖ సైతం కట్టడి చేసే పరిస్థితి లేదని గిరిజన గ్రామాల్లో భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది. అంటే సందర్భంలో ఎవరైనా అమాయక గిరిజనులు తీసుకున్న వడ్డీలకు తిరిగి చెల్లించిన యెడల భూములను సైతం స్వాధీనం చేసుకునే పరిస్థితి కూడా ఆయా గ్రామాల్లో ఉంటుందని ఇప్పటికే అనేక భూములను తమ చెప్పు చేతుల్లోనే ఉంచుకొని ఆంధ్ర రైతులకు కౌలు రూపంలో అంటగట్టడం జరుగుతుందని ఇటువంటి పాపాన్ని అరికట్టే నాధుడే లేడంటూ ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్టు మరియు పీసా చట్టాన్ని అమలు చేయాలని గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి

# కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర...

**- నియోజకవర్గ స్థాయిలో పట్టణ,మండల అధ్యక్షుల నియామకం.**
**- ఇన్నాళ్ల నిరీక్షణకు తెర.**
**- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రణవ్ సూచన.**
**- పదవుల ప్రకటనతో కాంగ్రెస్ లో నయా జోష్.**





హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్,జమ్మికుంట పట్టణ,మండల,వీణవంక,ఇళ్ళందకుంట మండలాల పార్టీ అధ్యక్షుల నియామకం ఆదివారం రోజున జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు నూతనంగా నియమించబడ్డ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు.హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మేకల తిరుపతి,మండల అధ్యక్షుడిగా కొల్లూరి కిరణ్ కుమార్,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సుంకరి రమేష్,మండల అధ్యక్షుడిగా వీరమనేని పర్శరామరావు,వీణవంక మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఇళ్ళందకుంట మండల అధ్యక్షుడిగా పెద్ది కుమార్ లు నియమితులైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని,పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని,రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని,కార్యకర్తలను కపడుకుంటామని,ఎవరు అధైర్యపడొద్దని అందరికీ అవకాశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు.గ్రామ స్థాయిలో పార్టీని బలపరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ స్థాయిలో సీట్లు పొంది ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామిరెడ్డి,హనుమాన్ దేవాలయ చైర్మెన్ కొలిపాక శంకర్,జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య,సాహెబ్ హుస్సేన్,సొల్లు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాల పాత్ర కీలకం

**- ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం**
**-మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**





వెల్దుర్తి మండలం 5జనవరి తెలంగాణ పత్రికమెదక్ జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిదిలోని జీడిపల్లి గ్రామంలో శ్రీమతి.దోమకొండ అనిత వెంకటరమణ సహకారంతో (68) సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చుని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చుని, మరియు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చుని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు చేధించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అందువల్ల సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డి.ఎస్.పి .ఎస్.వెంకట్ రెడ్డి , తూప్రాన్ సి.ఐ.రంగకృష్ణ , మనోహరాబాద్ ఎస్.ఐ.సుభాష్ గౌడ్ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు మంచి ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్**

ఇబ్రహీంపట్నం జనవరి 05 (తెలంగాణ పత్రిక):-క్రీడలు మంచి ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ అన్నారు.ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రాయపోల్ ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సకల సంతోషాలతో జరుపుకుంటూ యువత ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆటలలో పోటీ తత్వాన్ని మెరుగుపరుచుకుంటూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ సామరస్యంగా పండుగను జరుపుకోవాలని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు,బ్యాంకు డైరెక్టర్ జిలకపల్లి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం,గోదల శ్రీనివాస్ రెడ్డి,పాశం నర్సింహా,సిహెచ్ నర్సింహా,డొంకని మణికంఠ,మాడలా శ్రీనివాస్ రెడ్డి,సీహెచ్ మహేష్,రాసుల శ్రీశైలం,టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఎండీ.పాషా,సిహెచ్ రాజు గౌడ్,బుయ్య శివశంకర్,ఎస్ శివలింగం,బుయ్య శ్రీను,ఆర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన.డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక

సావిత్రిబాయి పూలే జన్మదినం జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం నిర్ణయించాలి

డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు . 9966336457 .


**- మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జి ఓ . నెంబర్ 9 ప్రకటించినందుకు**

నర్సంపేట జనవరి 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి 3 జనవరి 2025 వ తేదీన భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు . సామాజిక ఉద్యమకారిని . సంఘసంస్కర్త . సావిత్రిబాయి పూలే 194 వ జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జి ఓ . నెంబర్ 9 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందుకు కృతజ్ఞతలు . ప్రతి సంవత్సరం జనవరి 3 వ తేదీన సావిత్రిబాయి పూలే జన్మదిన ప్రభుత్వ పరంగా అధికారికంగా ప్రతి విద్యా సంస్థలలో జరుపుకోవడం మహిళా ఉపాధ్యాయులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుంది . మహనీయుల గురించి నేటితరం విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది . వచ్చే విద్యా సంవత్సరం నుండి మహిళా ఉపాధ్యాయులకు మండల స్థాయి . జిల్లాస్థాయి . మరియు రాష్ట్రస్థాయిలలో సావిత్రిబాయి పూలే పేరిట అవార్డులను కూడా ప్రధానం చేయాలని. బాలికలకు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించాలని మనవి .



**- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు సామాజిక కార్యకర్త . 9966336457 .**

## సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ రిలీజ్ ఏర్పాట్ల పరిశీలన..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 05ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్రజెంటేషన్‌లో విడుదలవుతున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ట్రైలర్ లాంచ్ ఏర్పాట్లను ఆదివారం జిల్లా ప్రతినిధులు పరిశీలించారు. నిజామాబాద్‌లోని పాత కలెక్టరేట్ మైదానంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు సినిమా ట్రైలర్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నటీనటులతో పాటు డైరెక్టర్ అనిల్ రావిపూడి, నిర్మాతలు, సాంకేతిక సిబ్బంది రానున్నారు. కార్యక్రమంలో ఎస్వీసీ మేనేజర్ నాగేశ్వరరావు, నరాల సుధాకర్, సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలకు నీళ్లు పోసి సంరక్షిస్తున్న వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య




నర్సంపేట జనవరి 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం లోని పశువుల బోను వద్ద గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నెలవారికి ముందు నాటిన వేప మొక్కకు నేడు సంరక్షణ చేసి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలన్నారు. పశువుల బోను వద్ద నాటిన వేప మొక్క చెట్టు పెరిగి చెడుగాలిని ఆకర్షించుకుని బోను వద్ద ఉన్న మానవాళి ప్రాణవాయువు పశుపక్షాదులకు గాలి నీడ మంచి వాతావరణం అందించాలని భగవంతుని వేడుకొని వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బట్టు వెంకన్న యాదవ్ మైల మొగిలి యాదవ్ కోమల తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని

**- కొత్తగూడెం కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ : ఎమ్మెల్యే కూనంనేని.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 5 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం పట్టణ సమీపంలోని గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలంలోనే ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.



# సర్దార్ సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గిల కత్తుల నాగమణి గౌడ్ ఎన్నిక ...

**- తుంగతుర్తి నియోజకవర్గ : ఇంచార్జ్ షేక్ జానీ.**

తెలంగాణ పత్రిక జనవరి 5.సర్దార్ సర్వాయి పాపన్న కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గిలకత్తుల నాగమణి గౌడ్ ఎన్నిక " సూర్యాపేట పట్టణం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సభధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్ మరియు గిల కత్తుల రమేష్ గౌడ్ అధ్యక్షన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కోడూరి పరుశురాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్,సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ గిల కత్తుల రమేష్ గౌడ్, ఆధ్వర్యంలో నియామాక పత్రం అందజేయడం జరిగింది. గిలకత్తుల నాగమణి గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కనగానే సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖర్జూరి తిరుపతి గౌడ్, నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు మారగోని అంజయ్య గౌడ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగం రవీందర్ గౌడ్,కొత్తగా ఎన్నికైన కమిటీలు సర్దార్ సర్వాయి పాపన్న కల్లుగీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం గిలకత్తుల రమేష్ గౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శిగా అనంతుల నవ్యశ్రీ గౌడ్, సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులుగా పులుసు



నరహరి గౌడ్,ప్రధాన కార్యదర్శిగా నాగరాజు గౌడ్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా బైరు శ్రీనివాస్ గౌడ్, సంస్కృతిక విభాగము అధ్యక్షులు ఉయ్యాల శివరామకృష్ణ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు వడ్లకొండ వెంకన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు రాములు గౌడ్, జిల్లా కోశాధికారి గిలకత్తుల రమేష్ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగము అధ్యక్షులు బూర నాగరాజు గౌడ్, రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,పాపన్న వారసులు కర్పూజా తిరుపతి గౌడ్, ఆంజనేయులు గౌడ్,రవీందర్ గౌడ్,కోటయ్య గౌడ్,శంకర్ గౌడ్, నరసింహా గౌడ్,సంధ్య గౌడ్,మంగమ్మ గౌడ్,కరీంనగర్ జిల్లా పులుసు నరహరి గౌడ్, నాతి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం లో మాట మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.**

**- బి ఆర్ ఎస్ మండల కమిటీ**

నర్సంపేట జనవరి 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ప్రతీ ఎకరాకు రైతు భరోసా 15 వెలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నర్సంపేట బి ఆర్ ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండు చేశారు.ఈ రోజు మండల పార్టీ ముఖ్యనాయకుల సమావేశం రూరల్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ప్రతీ ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 15 వెలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయ్యిన తరువాత ఇప్పుడూ ఎకరాకు 12 వెలు ఇస్తాం అని రైతులను మోసం చేస్తుంది అని విమర్శించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతులకు రెండు సీజన్లు రైతుభరోసా ఇవ్వలేదని అట్టి పాత రైతుభరోసా రూపాయలు ఎకరాకు 15 వెలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులకు రుణ మాఫీ 40 వేల కోట్లు చెయ్యవలసి ఉండగా కేవలం 20 వేళ కోట్లు మాఫీ చేసి సగం మంది రైతులకు రుణ మాఫీ చేయకుండా మోసం చేస్తుంది అని విమర్శించారు.అదేవిధంగా కౌలురైతులకు రైతుభరోసా ద్వారా ఎకరకు రూపాయలు 15 వెలు ఇస్తాం అని చెప్పి ఇప్పుడూ వారి గురించి ఏమి మాట్లాడటం లేదు అనీ విమర్శించారు.రైతులకు తప్పుడు హామీలు ఇచ్చి,ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే జై పాల్ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య,మోటూరి రవి,కోడూరి రవి,భూక్యా వీరన్న,కడారి



కుమారస్వామి, కట్ల సుదర్శన్ రెడ్డి తల్లపెల్లి రాంప్రసాద్ కందుల రాజీ రెడ్డి,అల్లి రవి,పత్రీ కుమారస్వామి,చుందు ప్రశాంత్,తుత్తూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కమీషన్ ను ఏర్పాటు చేయాలి....

కేసముద్రం ప్రతినిధి, జనవరి 5( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులందరికీ నివాస స్థలాలను కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఫించన్ మంజూరు చేయాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కమీషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రౌండ్ టేబుల్ సమావేశం తీర్మాణాలు:-**

తెగబడి కొట్లాడి తెలంగాణను సాధించుకున్నాక కెసిఆర్ మాజీ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కళాకారుల పేరుతో కేవలం 350 మందికే కొలువులు ఇచ్చారే తప్పా మెజారిటీ పోరాటయోధులను మరిచిపోయారని, తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యమంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించారని విమర్శించారు.భారత స్వాతంత్ర్య పోరాట సమరయోధులను గుర్తించి, గౌరవించి సమరయోధుల పెన్షన్ ను ఇచ్చారని, అంతేగాక గతంలో ఇదే గడ్డమీద జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధులను గుర్తించటం కూడా జరిగింది. కానీ 1969లో మొదలై 2014 వరకు సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారిని పోరాటయోధులుగా నేటికీ గుర్తించకపోవడం విచారకరం అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలు, ఎన్నికల మేనిఫెస్టో అంశాల ప్రకారం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమించి హాలో హాలో తద్వారా ఉద్యమకారులను గుర్తించాలని, గౌరవప్రదంగా గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో నష్టపోయిన వారికి, ఇతర కళాకారులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఉద్యమకారుల కోసం ప్రత్యేక బడ్జెట్



ను కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు జైసింగ్ రాథోడ్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం, పి.సి.సి. సభ్యులు దస్రునాయక్, తాజా మాజీ సర్పంచులు భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరాచారి, ఉద్యమకారుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, సంగె రాజ్ కుమార్, వేల్పుల రేవంత్, కర్పూరపు మురళి, మహమ్మద్ అంకూస్, ఏల్పుగొండ మధుకర్, ఒర్రె యాకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మలేందర్, మందుల పరశురాములు, షేక్ ఇమామ్, ఫైండ్ల యాకయ్య, నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

# దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట మండలం జనవరి 5 (తెలంగాణ పత్రిక)దమ్మపేట మండలంలోఎమ్మెల్యే జారె ఆదినారాయణ. పర్యటించారు. మడలకేంద్రంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో బిగ్ టీవి వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎల్విఆర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచితమెడికల్ క్యాంపును ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మండల కేంద్రంలో లబ్ధిదారుల వద్దకువెళ్లి అందించారు. గిరిజన బాలుర హాస్టల్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. బంజారా కాలనీలో గవర వారి నూతన వస్త్రాలంకరణ వేడుకలు, జగ్గారం గ్రామంలో పెనుబల్లి వారి మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని అక్షింతలు వేసి చిన్నారులను ఆశీర్వదించారు. బాలరాజుగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కొమరం శ్రీను దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళి



అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# దొంగతనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు...

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 05 నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం మూడవ టౌన్ పోలీసులు దొంగతనాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది ఇట్టి ప్రోగ్రాంలో సుమారు వందమంది కాలనీవాసులు హాజరు కావడం జరిగింది.




# సారంగపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ఏం.ఎల్.సి జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

సారంగాపూర్ మండల్ (తెలంగాణ దినపత్రిక) జనవరి 5సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామం దుబ్బరాజన్న ఆలయంలో సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం.ఎల్.సీ జీవనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కె.రాంచదర్ రెడ్డి, బొడ్డుపెల్లి రాజన్న ,ఆకుల రాజారెడ్డి ,సుధాకర్, శంకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు హరీష్, ముద్దం చిరంజీవి,రాజేష్, కొలపాక రాజు, బదినేని లక్ష్మి నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ కంటేశ్వర్ లో తల్లిదండ్రులు మందలించారని విద్యార్థిని ఆత్మహత్య..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 05 హాస్టల్ కి వెళ్ళమని తల్లిదండ్రులు మందలించడంతో విద్యార్థిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఘటన నగరంలోని మూడవ టౌన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే నగరంలోని కంటేశ్వర్ లోని లక్షిత(16) హాస్టల్ కి వెళ్ళమని తల్లిదండ్రులు చెప్పారు అందుకు విద్యార్థిని వెళ్లనని నిరాకరించినట్లు తెలుస్తోంది.దీంతో తల్లిదండ్రులు మందలించడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# ప్రేరణ సంభ్యంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకి కి చీరలు పంపిణీ

**- ముఖ్యఅతిథి కేకే మహేందర్ రెడ్డి**

ముస్తాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఆదివారం రోజున ప్రేరణ సంభ్యంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకి కి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతు. ప్రేరణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థ స్థాపక అధ్యక్షులు కండి సురేష ఎమ్మెస్ చదువుడునేటప్పుడు పెదలకు సహాయం చెయాలనే అలోచన వచ్చిందని. అలాంటి సేవలు మరి ఎన్నా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు సడిమేల బాలయ ,మండల మరియు గ్రామ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# 20 వేల రూపాయలను ముస్తాబాద్ సొసైటీ లో ఫిక్స్ డిపాజిట్ చేసిన తోటి విద్యార్థులు

ముస్తాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలానికి చెందిన పర్స రాజు ఆరోగ్యం భాగలేక గత 15 రోజుల క్రితం మరణించాడు. రాజుకు ఇద్దరు పిల్లలు సుదీక్షణ 6 సంవత్సరాలు, శ్రీయన్ష్ 3 సంవత్సరాలు రాజుతో చదువుకున్న ప్రభుత్వ పాఠశాల క్లాస్ మెంట్ మిత్రులందరూ 20 వేల రూపాయలను ముస్తాబాద్ సొసైటీ లో ఫిక్స్ డిపాజిట్ చేయించడం జరిగింది. ఆ బాండ్ తో పాటు 4 వేల నగదును రాజు కుటుంబ సభ్యులకు ఈరోజు అందించారు. ఈ కార్యక్రమంలో శీలం స్వామి, చింతోజు అమర్, వట్టెల రమేష్, సందుపట్ల శ్రీనివాస్, మాచర్ల శేఖర్, మిడిదొడ్డి బాలయ్య, అనమేని నర్సింలు, ఎస్కే దస్తగిరి, కొమ్మాట సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఎంఐఎం నాయకులు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి05 నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్‌ను ఎంఐఎం నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్య కారణంగా తోపుడు బండ్లు, వీధి వ్యాపారులను వీక్లీ మార్కెట్ నుంచి తరలించారన్నారు. దీనివల్ల నిరుపేదలైన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అధికారులు వెంటనే స్పందించి వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్, నాయకులు షకీల్ అహ్మద్ తదితరులు పాల్గన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం...

చిగురుమామిడి,జనవరి05(తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలో కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి కి,డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మహమ్మద్ కుతుబుద్దిన్, బొడిగ పరిశరాములు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లుగా ఎన్నికైనందుకుగాను శాలువాతో సన్మానం చేసి శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చందబోయిన పరశురాములు, నిలుగొండ కిషన్,కుతాడి కొమురయ్య,మల్లం బాలయ్య, నాయకులు చిట్టిమల్ల రవీందర్,శ్రీమూర్తి రమేష్, దాసరి ప్రవీణ్,ఎనగందుల లక్ష్మణ్,పోటు మల్లారెడ్డి,తేలు వెంకన్న,అనవోజు బాలకృష్ణమచారి, గందె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆగని సమ్మె సాగని చదువులు...

**- మానవ హక్కులను హరిస్తున్న ప్రభుత్వం**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5: కామారెడ్డి జిల్లాలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 27 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ కేజీబీవీ, ప్రత్యేక అవసరాలు గత 30 రోజుల తాము సమ్మె చేస్తున్నందున అప్పట్నుండి విద్యార్థులకు విద్యా బోధన అందడం లేదని, ఇది మానవ హక్కులను ఉల్లంఘించడం అవుతుందన్నారు. దానికి ప్రభుత్వమే జవాబు చెప్పవలసిన అవసరం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఇచ్చిన హామీని అమలు చేయాలని వెంటనే తమను రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగత కల్పించాలని డిమాండ్ చేశారు. తామంతా మెరిట్ కం రోస్టర్, ఇంటర్వ్యూ, రాత పరీక్ష ద్వారా నియామకమై 18 సంవత్సరాల నుంచి విద్యాశాఖలలో పనిచేస్తున్నా కనీస వేతనాలు లేవని, తాము శ్రమ దోపిడి గురి అవుతున్నామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం ఉల్లంఘిస్తుంది అని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ టీచర్లు తమకు కావాలని చెప్తున్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాలను పంపించడం ఇది చట్ట విరుద్ధమని ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. ఇప్పటివరకు మా స్వశక్తితో ఉద్యమం నడుస్తున్న ప్రతిపక్షాలు



నడిపిస్తున్నారంటూ రాజకీయ కుట్ర జరుగుతుందన్నారు. చెప్పి తప్పించుకోవడం ముఖ్యమంత్రి హెూదాకు తగదన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమముగా మార్చి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు, సంతోష్ రెడ్డి, రాములు, వనజ,రమేష్, శ్రీవాణి,శైలజా,కాళిదాసు, వీణ,చిరంజీవి, కృష్ణ, శ్రీనివాస్,మాధవి,సంధ్యా,దినేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారు బాయిల్డ్ రైస్ మిల్ డైవర్ కుటుంబానికి కుటుంబ భరోసా అందజేసిన టిఆర్ఎస్కెవి అధ్యక్షులు చలువాది సైదులు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 05హుజూర్ నగర్ మండలం.బూరుగడ్డ గ్రామానికి చెందిన చింత శ్రీను గత 25 సంవత్సరాల నుండి పార్ బయెల్డ్ రైస్ మిల్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం చింత శీను అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి పారుబాయిల్డ్ టిఆర్ఎస్కెవి ఆధ్వర్యంలో 60 వేల రూపాయలు కుటుంబ భరోసా క్రింద ఆర్థిక సాయం అందించడం జరిగింది. అనంతరం అధ్యక్షులు చలువాది సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ లేబర్ ఇన్సూరెన్స్, కుటుంబ భరోసా లాంటి ఇన్సూరెన్స్ ఉండాలని, మిల్లు డ్రైవర్లు జాగ్రత్తగా పని చేయాలని, అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్లో ఉచితంగా చికిత్స చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి. అధ్యక్షులు సలిగంటి జానయ్య, సిఐటియు అధ్యక్షులు చింతకాయల పర్వతాలు, సిహెచ్



ఎర్రయ్య, ఎం వీరబాబు ,ఎస్ బాలకృష్ణ ,పి లింగయ్య, వి బ్రహ్మం,పి వెంకన్న, పి మల్లయ్య సీతారాములు, బి వెంకటరెడ్డి లోకేష్ ,డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి భారీగా విరాళాలు

నస్పూర్, జనవరి 5 (తెలంగాణ పత్రిక):మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి ముందు నిర్మిస్తున్న ఆలయం మండప నిర్మాణానికి కాదాసు అనూష-భీమయ్య దంపతులు 10000/-రూపాయలు, మూల ప్రవళిక-వంశీకృష్ణ దంపతులు 10116/- రూపాయలు, ముచ్చర్ల లక్ష్మి-లచ్చయ్య దంపతులు 10016/-రూపాయలు, పూదరి రజిని-శ్రీధర్ దంపతులు 10016/-రూపాయలు, నేరెళ్ల వాణి-శ్రీనివాస్ దంపతులు 2016/-రూపాయలు, కర్నె లలిత-ఆనంద్ దంపతులు 2016/-రూపాయలు, ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారు గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ .... శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడుపడవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కత్తి కార్తీకగౌడ్

దుబ్బాక ప్రతినిధి, జనవరి05(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామమాజీ ఉపసర్పంచ్ జనగామ రాజలింగం కుమార్తె వర్షిక మొదటి పుట్టినరోజు వేడుకలకు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తికగౌడ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, అనిల్ గౌడ్, రైతు సమన్వాయకర్త కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, తిరుమల గౌడ్, రాజు, ప్రవీణ్, చందు, మహేందర్ గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య బోధిస్తున్న గెస్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలి

**- విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కొత్మీర్కర్ వినయ్ కుమార్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య బోధిస్తున్న గెస్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కొత్మీర్కర్ వినయ్ కుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య బోధిస్తున్న గెస్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వారికి కనీస ఉద్యోగ భద్రత లేకపోవడం బాధపడవలసిన విషయమని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలు గెస్ట్ లెక్చరాల మీద ఆధారపడి నడుస్తున్నాయి అన్నారు. అవర్లి బేస్డ్ పేమెంట్ రద్దుచేసి కన్సలిడెండ్ పేమెంట్ ఇవ్వాలన్నారు. అలాగే గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్




ఉద్యోగస్తులను ప్రభుత్వం చిన్న చూపు చూడడం సిగ్గుచేటు అన్నారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయలేని పక్షంలో కనీస పే స్కేల్ అన్న ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సాయిరాం, ప్రభాకర్, రాహుల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు వస్తాయో రావో ఆందోళనలో ఎస్సీ కాలనీ వాసులు



- అధికారులకు విన్నవించినా చర్యలు శూన్యం

దుబ్బాక ప్రతినిధి, జనవరి05(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని వినాయకుని గుడి దగ్గర ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతూ మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నాయి. గత కొద్ది రోజుల నుంచి నీరు లీకేజీ అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో కాలనీవాసులకు నీటి ఎద్దడి తలెత్తుతుంది. వాటర్ ట్యాంక్ పక్కనే ఉన్న రోడ్డుపై నీరు మొత్తం నిల్వ ఉండడంతో ఆ మార్గంలో ప్రజలు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు.ఈ ట్యాంకు ద్వారా ఎస్సీ కాలనీ ప్రజలకు నీరు సరఫరా అవుతుంది.ప్రతిరోజు ట్యాంక్ లీకేజీలు నీటి సరఫరా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు బంద్ అవుతుందో కూడా తెలియని పరిస్థితులలో వాటర్ మ్యన్ ఉండటం వల్ల రోజు ప్రజలు సమయానికి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్య చాలా రోజుల నుంచి ఎదురవుతున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదు. ఆదివారం ఉదయం నుంచి ట్యాంకులో ఉన్న నీరు మొత్తం లీకేజీ వల్ల ఖాళీ అయిపోయాయి. ప్రస్తుతం వాటర్ ట్యాంకులో నీళ్లు నిలువ ఉండడం లేదు. సోమవారం ఉదయం నల్లాల ద్వారా నీళ్లు వస్తాయో రావోని ఎస్సీ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మిషన్ భగీరథ నీటి సమస్య ఆ నీరు లీక్ కావడం వలన ఆ రోడ్డు గుండా నడవడానికి కూడా ఇబ్బంది అవుతుందని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించి నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు.ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు వాపోతున్నారు.

# మాటల్లో కోటలు... చేతల్లో కోతలు...

- కాంగ్రెస్ ప్రభుత్వం పై హరీశ్ రావు విమర్శ
- రాజకీయ ప్రయోజనాలు వదిలి ప్రజా ప్రయోజనాలపై కాంగ్రెస్ నాయకులు దృష్టి పెట్టాలి.
- సిద్దిపేటలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన పనులు రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.
- సిద్దిపేట ప్రజలపై ఎందుకు ఇంత వివక్ష.
- సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపరు.
- పనులు జరిగే వరుకు పోరాటం చేస్తా...
- పనులు జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టె ప్రసక్తే లేదు..
- నంగునూరు మండలం యువజన విభాగం నాయకుల సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

నంగునూరు, జనవరి 5 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ఎగవేతలు, కోతలు తప్ప పాలనపై పట్టు లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆదివారం నంగునూరు మండల బి ఆర్ ఎస్ యువజన విభాగం నాయకులతో నిర్వహించిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఏడాదిలో మాటల్లో కోటలు కట్టి... చేతల్లో ఎగవేతలు, కోతలు మిగిల్చింది అని చెప్పారు. బి అర్ ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను బంద్ చేసి, ఆరు గ్యారెంటీలను అటక ఎక్కించారని ఎద్దేవా చేసారు. బతుకమ్మ చీరలు, దళిత బందు, బిసి బందు, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్టు ఆపేశారు. వానాకాలం రైతు బందు వేయలేదు, చెరువుల్లో చేప పిల్లలను వేయడం బంద్ చేశారని అన్నారు. ఇలా సగం పథకాలు బంద్ చేసారు.. ఆరు గ్యారెంటీలని ఆగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి కింద మహిళలకు ఇస్తామన్నా రూ.2,500ల ఊసు లేదు, తులం బంగారం మాట లేదు.. రుణ మాఫీ సగం చేశారు.. రైతు భరోసా కొత్త నిబంధనలు పెట్టారు.. ఇలా మాటలు కోటలు... చేతల్లో కోతలు అని మండి పడ్డారు.

## ఏడాదిలో అభివృద్ధిలో ఎడారి...

పదేళ్లలో అభివృద్ధిలో పరుగులు పెట్టిన సిద్దిపేట ఏడాది లో అభివృద్ధి ఏడారిగా మారిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయ మాటలు చెప్పి అధికారం లో వచ్చిన కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ప్రజలపై కక్ష సాధిస్తున్నదని వాపోయారు. ప్రగతిలో పరుగులు పెట్టిన సిద్దిపేటను.. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రగతి ఆవేదనగా మార్చి వేశారన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరు అయిన పనులు రద్దు చేయడం, మధ్యలో పనులు ఆపడం.. ఇదంతా పథకం ప్రకారం జరుగుతున్న కక్ష పూరిత చర్య అని,సిద్దిపేట ప్రజల పట్ల కక్ష సాధించడం ఎందుకు అని ప్రశ్నించారు. శిల్పారామం. రంగనాయక సాగర్ టూరిజం, ఆసుపత్రి, రోడ్లు ఇతర ఎన్నో పనులు అర్ధాంతరంగా నిలిపి వేశారని చెప్పారు. కొత్తవి మంజూరు ఇవ్వక పోగా పాతవి నిలిపి వేయడం ఎంత వరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదేనా మీ ఏడాది పాలన... ఇదేనా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన.. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజా ప్రయోజనాలు పట్టవా అని నిలదీశారు. ఏడాది లో సిద్దిపేటకు ఒక్కటైనా మంచి పని చేశారా అని కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. రద్దు చేసిన పనులపై కాంగ్రెస్ నేతల వైఖరి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నిధులు రాక.. పనులు కాక సిద్దిపేట అభివృద్ధి ఆగిపోవడం వంటి వాటి వల్ల



ఈ ప్రాంత ప్రజలపై ఎందుకు ఇంత కక్ష అని, దీనిపై సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. సిద్దిపేట ప్రజల కొరకు అభివృద్ధి పనులు జరిగే వరకు పోరాటం చేస్తామని, అభివృద్ధి కొనసాగించే వరకు, రద్దు చేసిన పనులు ప్రారంభం అయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమన్నారు.

## యువతదే భవిష్యత్....

ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై ప్రజల్లో కి తీసుకెళ్లి బాధ్యత యువతదే అని హరీశ్ రావు అన్నారు.భవిష్యత్ యువతదే, యువత రాజకీయాల్లో ముందు వరుసలో ఉండాలన్నారు. నంగునూరు మండలంలో పదేళ్లలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేశారు. నాల్గు వరుసల రహదారులు, విద్యా, వైద్యం అన్నింటి లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నది ఇది ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. గత ప్రభుత్వంలో సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువకులకు సముచిత స్థానం ఇస్తామని, క్రియాశీలకంగా పార్టీలో పాల్గొనాలని కోరారు.

# ప్రశ్నించే వ్యక్తిగా కాదు సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఉంటా..



- ఎమ్మెల్సీ అభ్యర్థి మార్పడ్గ చేన్న కృష్ణరెడ్డి

దుబ్బాక ప్రతినిధి, జనవరి05(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉస్మానియా యూనివర్సిటీ మ్యాథ్స్ ప్రొఫెసర్ మార్పడగ చేన్న కృష్ణారెడ్డి ఉమ్మడి మెదక్,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్ట భద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థిగా పోటీలో నిలుస్తున్న సందర్భంగా తెలంగాణ యువశక్తి ఆధ్వర్యంలో స్వగ్రామమైన రామక్కపేటలోని ఆదివారం మున్నూరు కాపుసంఘంలో గ్రామం లోని కులపెద్దలు, యువజన సంఘాలు, పట్టభద్రులతో కలిసి ఆశీర్వాద సభను ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా కృష్ణరెడ్డి మాట్లా డుతూ పుట్టిన ఊరు రామక్కపేట గ్రామం అంటే ఎంతో అభిమానం గ్రామంలోనే మొదటి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నా ప్రజల ఆశీర్వాదముతో తప్పకుండా గెలు స్తున్న మన గ్రామంలో విజయోత్సవ సభను నిర్వహించుకుందామని దీమా వ్యక్తం చేశారు. నేను ప్రశ్నించే వ్యక్తిగా కాదు సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఉంటానని అన్నారు. ప్రభు త్వ పాలనపరంగా సంక్షేమ అభివృ ద్ధి పరంగా తోడుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, తెలంగాణ యువశక్తి టీం సభ్యులు, రామక్కపేట గ్రామ పెద్దలు యువ కులు, వివిధ కుల సంఘాల నాయ కులు, వివిధ యువజన సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులకై పోరాడతాం....

- అక్రెడిటేషన్ లు తగ్గిస్తే ఊరుకునేది లేదు
- గజ్వేల్ లో టియుడబ్ల్యూజే జిల్లా సభ్యత్వ నమోదు
- టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 05, (తెలంగాణ పత్రిక):అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంనికీ ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల ఆరోగ్యం కొరకు రూ.35 కోట్ల సిఎంఆర్ఎఫ్ నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ. కోటి ఉన్న బడ్జెట్ ను వందకోట్లకు తీసుకువెళ్ళిన ఘనత నాటి ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల మంది జర్నలిస్టులకు శిక్షణ శిబిరాలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో 450 మంది జర్నలిస్టులకు 20 వేల చొప్పున వైద్య ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలు ఉన్న అక్రెడిటేషన్ కార్డులను 20 వేలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణదే అని అల్లం నారాయణ అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ మాట్లాడుతూ సంస్థను నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల వ్యతిరేక చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడితే పోరాటం కోసం సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గ టియూడబ్లూజే కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గరిదాస్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బాలరాజ్, కోశాధికారిగా రమేష్ లు ఎన్నిక కాగా, టెంజూ అధ్యక్షునిగా మీర్జా



అహ్మద్ బేగ్, కార్యదర్శిగా సాయిబాబాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షులు హజారే, రాష్ట్ర కోశాధికారి యోగి, తెంజు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రమణ, జర్నలిస్టులు కరుణాకర్, జహంగీర్, నరేష్, నాగరాజులతో పాటు సుమారు వందకు పైగా విలేకరులు పాల్గొన్నారు.

# రెడ్డి సేవా సమితి ఉపాధ్యక్షునిగా చలివేంద్రి వెంకట్ రెడ్డి

- ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు
- గతంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన వెంకట్ రెడ్డి



శంషాబాద్ ప్రతినిధి, జనవరి 05,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రెడ్డి సేవాసమితి ఉపాధ్యక్షుడిగా సలివేంద్రి వెంకట్ రెడ్డి ని శంషాబాద్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఎన్నుకున్నారు.పలువురు పోటీకి నిలవగా సలివేంద్ర వెంకట్ రెడ్డి గెలుపొందారు. ఆయన సేవలు శంషాబాద్ రెడ్డి సేవా సమితి గుర్తించి ఉపాధ్యక్షుడి పదవి కట్టబెట్టినందుకు రెడ్డి సేవా సమితి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో వెంకటరెడ్డి తెలంగాణ ఉద్యమ కారుడిగా,టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షునిగా, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు. శంషాబాద్ మార్కెట్ కమిటీ సభ్యునిగా, కమిషన్ ఏజెంట్ గా పని చేస్తూనే రియల్ ఎస్టేట్ వ్యాపారిగా కొనసాగుతున్నారు. టిఆర్ఎస్ పార్టీలో మామూలు కార్యకర్త స్థాయి నుంచి ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నారు.

# ఘనంగా టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలు

- గజ్వేల్ పట్టణంలో గుళ్ళల్లో ప్రత్యేక పూజలు, మసీదులో ప్రార్ధనలు, అన్నదానం, కేక్ కటింగ్ చేసిన అభిమానులు
- గజ్వేల్ నియోజకవర్గంలో గడపగడపకు కాంగ్రెస్ వాటిని చెరువు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించిన టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు
- గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని జెడ్పిటిసిలు మావే అని స్పష్టం చేసిన శ్రీకాంత్ రావు








గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 05, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని గజ్వేల్ పట్టణంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్న గారి మదన్మోహన్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడ్చెడ్ రోడ్ లోని ఐఓసి పెట్రోల్ పంప్ దగ్గర కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అభిమానుల ఆనందోత్సహాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం కోట మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇందిరాగాంధీకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బావ సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరా పార్కు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గజ్వేల్ లో గల గ్యార షరీఫ్ దర్గాలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

## గజ్వేల్ నియోజకవర్గం లో అన్ని జడ్పిటిసిలు కైవసం చేసుకుంటాం...

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఎంపీటీసీలు జడ్పిటిసిలు చేసుకుంటామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన సందర్భంగా కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామానికి కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖల ఆశీస్సులతో గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందరం కలిసి ముందుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రీకాంత్ రావు నేతృత్వంలో ముందుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గోపాలరావు పంతులు, గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు రాజి రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు ఇక్బాల్, తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్, జగదేవపూర్ మండల సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, ప్రవీణ్ గుప్తా, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, మనోహరాబాద్ సీనియర్ నాయకులు సంతోష్ పంతులు, మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండపాక కొమ్ము విజయ్ కుమార్, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, వర్గల్ మండల యువజన నాయకులు అనిల్ రెడ్డి, కాల్లకల్ మండల సీనియర్ నాయకులు నరసింహ, జానీ, మామిడి కృష్ణ, కృపా, మామిడాల నవీన్, మామిడాల ప్రవీణ్, కరుణాకర్ రెడ్డి, మర్కుక్ బిక్షపతి, శ్రవణ్ కుమార్ రెడ్డి, విజయ్, కొండపాక మండల కార్మిక విభాగ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, మనోహర్, మండల సీనియర్ నాయకులు సంతోష్ పంతులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వనాధపురంలో విద్యుత్ సబ్స్టేషన్‌లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 5(తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా గీసుకొండ మండలం విశ్వనాధ పురం లో గ్రామంలో రూ 8 కోట్ల 40 లక్షలతో నిర్మించే మూడు 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లకు ఆదివారం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. పాల్గొన్న ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మురళి నాయక్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం... గీసుకొండ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన సంక్షేమ పథకాలు బరాబర్ అమలు చేస్తాం... ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉంది పాలకుల కోసం కాదు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు, ఐదు ఎకరాల కే పరిమితం చేస్తుంది అని బిఆర్ఎస్ నేతలు ఏది పడితే అది ప్రచారం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి మీడియా సంస్థల్లో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ నేతలు ఒక్క హామీ పూర్తి చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50,000 ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం. రాష్ట్రంలో మహిళలు ఏ మూల నుంచి ఏ మూలకైనా ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచాం. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలకు ఉచితంగా విద్యుత్తు, పంటల బీమా, రైతు బీమా అమలు చేస్తున్న ము. సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తూ.. చివరి గింజ వరకు కొనుగోలు చేశాం. పాత పథకాలకు కోత విధించకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతుంది. మేం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, రేషన్ కార్డులు, రుణమాఫీ చేస్తామని



ఎన్నికల ముందు ప్రకటించాము .. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నాం.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలుసగర్వంగా తలెత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయండి.. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్య క్రమాలను సంక్రాంతి సంబరాల తో పాటు విస్తృతంగా ప్రచారం చేయండి ప్రజల్లోకి తీసుకు వెళ్లండి పదేళ్లపాటు పాలించిన టిఆర్ఎస్ నేతలు మిగులు బడ్జెట్ లో కూడా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 2 లక్షల లోపు రుణమాఫీ చేశాం. దాదాపు 22 వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశాము. ఆధార్ కార్డులో, బ్యాంకు పుస్తకంలో తప్పులు దొర్లి రుణమాఫీ కాకపోతే ఇంటింటికి సర్వే చేసి వారికి కూడా 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాము బి ఆర్ ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఇబ్బందులు సృష్టించిన ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుంది సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నాం. ఏడాదికి 12,000 రైతుల ఖాతాలో జమ చేస్తాము. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాంభూమిలేని నిరుపేద కూలీలు కూడా మా బిడ్డలే.. వారి బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి 12,000 జమ చేస్తాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. బంగారు తెలంగాణ చేస్తామని 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ నేతలు ఇల్లు కూడా





ఇవ్వలేదని నా పాదయాత్ర సమయంలో మీరంతా ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఆవేదనను అర్థం చేసుకొని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మించబోతుంది. ఇంటికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడి ప్రభుత్వం అందిస్తుంది. ఈ ఏడాది 5వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ప్రతి పని ప్రజల కోసం చేస్తుంది. పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు చేసుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## బెటాలియన్ కానిస్టేబుల్ సందీప్ కు ఘన సన్మానం



కోటగిరి( తెలంగాణ పత్రిక) జనవరి5. ఇటీవల జరిగిన పోలీస్ రిక్రూమెంట్ లో బెటాలియన్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీకి చెందిన పి. సందీప్ ను గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఉద్యోగం సాధించిన సందీప్ ను ఆదర్శంగా తీసుకోవాలని కాలనీ యువకులకు సూచించారు. వినాయక నగర్ కాలనీ నుండి బెటాలియన్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించినందుకు కాలనీ వాసుల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి. హన్మాండ్లు ఉద్యోగులు అశోక్ చిన్నప్ప కొలంబాస్ శ్రీనివాస్ రాజు, గంగాధర్ ఆనంద్ అరుణ్ శ్రీనివాస్ సాయిబాబు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(తెలంగాణ పత్రిక ): చెస్ క్రీడతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ -7, 9,11,15 బాల బాలికల చెస్ పోటీలలో విజేతలకు షీల్డ్ లు,సర్టిఫికెట్స్ అందజేసి మాట్లాడారు. అంతకుముందు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పుట్టినరోజు సందర్భంగా అసోసియేషన్ సభ్యులు క్రీడాకారుల సమక్షంలో బారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు.ఎక్కడ ఇలాంటి పోటీలు ఉన్న చెస్ క్రీడాకారులు వెళ్లి పాల్గొని క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకొని, తమ ప్రతిభను చాటాలన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వంద మంది క్రీడాకారులు హాజరుకాగా 24 మంది విజేతలుగా నిలిచారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో గత 10 సంవత్సరాలుగా చెస్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందిస్తున్నామని తెలిపారు. చెస్ పోటీలో పాల్గొన్న సుమారు 100 మంది విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్.సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు సాయికుమార్, సహాయ కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి వెంకట మురళీ,కార్యవర్గ సభ్యులు జానయ్య, రాజేష్, నరసింహారావు, మచ్చా శాంత కుమార్,భిక్షం,కళ్యాణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## కాటేదాన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి...



రాజేంద్రనగర్ ప్రతినిధి,,జనవరి 05,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కాటేదాన్ ప్రాంతంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతిచెందిన వ్యక్తి యొక్క వయసు 40 నుంచి 45 సంవత్సరాలుగ ఉండవచ్చని పోలీసులు తెలియజేశారు. చనిపోయిన వ్యక్తి మార్కెట్ ప్రక్కన కల్లు కాంపౌండ్ గోడకు తనకు తాను కిందపడి చనిపోయినట్టు కనపడుచున్నదని పోలీసులు తెలిపారు. చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తించి నట్లయితే పోలీస్ స్టేషన్ మైలార్దేవపల్లి ని సంప్రదించగలరని పోలీసులు తెలియజేశారు. 9490617459, 9490617267 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఇట్టి విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సింగారపు సైదులు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 05మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసియున్న రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్గా సింగారపు సైదులు ఆదివారం ప్రమాణస్వీకారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు కొండేటి రాంరెడ్డి దేవాలయం ఛైర్మన్ గా సింగారపు సైదులు ధర్మకర్తలు గా కంచాల వీరారెడ్డి పుట్టపాకుల మల్లీశ్వరి ఉబ్బేపల్లి సైదులు ఐతగాణి శివ



నరగిరినాధుని కృష్ణమాచార్యులు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజూనాయక్ ఆదూరి కిషోర్ రెడ్డి గూడెపు శ్రీనివాస్ బలుసుపాటి రవి మోడె లింగయ్య గుండెపంగు కాశయ్య కుమ్మరికుంట్ల వెంకటనారాయణ ఇరిగెల సితరాంరెడ్డి బూషిపల్లి పిచ్చిరెడ్డి సింగారపు శ్రీనివాస్ నాగులుమీరా తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ధ్యానం తోనే ప్రశాంతత పై అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక జనవరి 5 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోని ధ్యానం తోనే ఒత్తిడి తగ్గి మన జీవనం ప్రశాంతంగా సాగుతుందని హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ సతీష్ శ్రీహరి పేర్కొన్నారు ఆయన హార్ట్ ఫుల్ సంస్థ ఆధ్వర్యంలో ధ్యానంపై స్థానికులకు అవగాహన కల్పించారు.. స్థానికులతో ధ్యానం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం నిత్యజీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతామని ధ్యానం చేస్తే ప్రశాంతంగా ఉండడం పాటు మన జీవనాన్ని అన్ని విధాల మెరుగుపరుచుకోవచ్చని సూచించారు ప్రతి వ్యక్తి కనీసం రోజు అరగంట పాటు ధ్యానం చేస్తే ఒత్తిడి తగ్గి విజయం సాధిస్తామని చెప్పారు.. సంస్థ సభ్యులు శ్రీనివాస్ నరేష్ , జాబు కాంతారావు కొండు జనార్ధన్, ముత్తినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు,,

## కొడిమ్యాల మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం

### - ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మంగళవారం బైక్ ర్యాలీ

కొడిమ్యాల జనవరి 05. (తెలంగాణ పత్రిక).కొడిమ్యాల మండల కేంద్రంలోని జస్టిస్ కుమారయ్య కళ్యాణ మండపంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి త్వరలో రాబోతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు నామినేషన్ వేసినందున మంగళవారం రోజున నమిలికొండ గ్రామం నుండి తిప్పాయపల్లె, నల్లగొండ, చెప్యాల, పూడూర్, అప్పారావుపేట, నాచుపల్లి, కొడిమ్యాల గ్రామాలలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలోవచ్చి కొడిమ్యాల గ్రామంలోని డా. బి ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద, ఛత్రపతి శివాజీ చాకలి ఐలమ్మ, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తదుపరి జస్టిస్ కుమారయ్య కళ్యాణ మండపంలో భారీ ఎత్తున సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశానికి ప్రజా ప్రతినిధులు విద్యార్థులు,



పట్టభద్రులు గౌరవనీయులు అందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి అన్న ఊట్కూరు రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.

## పొలంలోకి దూసుకెళ్లిన ధాన్యం ట్రాక్టర్






### - డ్రైవర్ కు తప్పిన ప్రమాదం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 05మఠంపల్లి మండలం నుండి హుజూర్నగర్ కు ధాన్యపు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ మ గ్యామ్ నగర్ దాటిన తర్వాత ప్రమాదవశాత్తు పొలంలోకి దూసుకెళ్లి ట్రక్కులోని ధాన్యం పొలంలో పడింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ కి ఎటువంటి ప్రమాదం జరగలేదనీ స్థానికుల సమాచారం.

## రోడ్లపై వివాదాస్పదంగా మారిన ప్లెక్సీ బోర్డులు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 05మఠంపల్లి మండల కేంద్రం నుండి హుజూర్ నగర్ కు వందలాదిమంది వివిధ పనుల మీద హుజూర్నగర్ కు వెళ్లడం జరుగుతుంది. ప్రయాణికులను సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లడానికి ప్రధాన రహదారిపై ఆటోలలో ఎక్కించుకొని గమ్మే స్థానాలకు చేరుస్తూ ఉండేవారు. ఇదిలా ఉండగా ఈమధ్య రోడ్ల పైన వ్యాపారస్తులు వారి షాపు సైన్ బోర్డులను రోడ్ల మీద పెట్టి ట్రాఫిక్కు అంతరాయం కలిగించడమే కాకుండా ఆటోలు మా షాపు ముందు నిలబెట్ట వద్దు అని ఆదివారం వారిపై దురుసుగా ప్రవర్తించడం జరిగిందని ఆటో యూనియన్ సభ్యులు గొడవకు దిగారు. నిత్యం భారీ వాహనాలు తిరిగే ప్రదేశం కాబట్టి ఇలా రోడ్డు మీదనే బోర్డులు పెడితే ఎలా అని ఆటో డ్రైవర్లు గత 20 సంవత్సరాల నుండి ఆటోలు పార్కింగ్ అక్కడే చేస్తున్నామనీ ఇప్పుడు షాపు యజమానులు ఇలా బోర్డు ఏర్పాటు చేసి మా షాపు ముందు ఆటోలు నిలబెట్టి ప్రయాణికులను ఇక్కడ నుండి ఎక్కించుకొని వెళ్లవద్దని ఆటో వారిని హెచ్చరించగా ఎప్పటినుండో ప్రయాణికులను అక్కడినుండే చేరవేస్తున్న మేము ఇప్పుడు వద్దు అంటే



మా పరిస్థితి ఏమిటి అని ఆటో డ్రైవర్స్ ఆందోళనకు దిగారు. షాపు యజమానులు ఇలా బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డుమీద పెడితే ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరువని గతంలో బస్టాండ్ ఉండేదనీ అది ఇప్పుడు లేకుండా స్వచ్ఛందంగా వారు కబ్జా చేయడం వల్లే మాకు ఈ పరిస్థితి ఏర్పడిందనీపోలీస్ అధికారులు స్పందించి. రోడ్లపై ఏర్పాటు చేసే బోర్డులను తీయించాలని ఆటో డ్రైవర్లు కోరుకుంటున్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి...

### -గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 05, (తెలంగాణ పత్రిక): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ సిబ్బందితో వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడం వల్లనే తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన స్పష్టం చేశారు. నిత్యం ఎంతో మంది వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసి ప్రమాదాలలో జరగడానికి కారణం అవుతున్నారని, కొందరు వారి విలువైన ప్రాణాలను కోల్పోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా బలి



తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ఇలాంటి ప్రమాదాలు జరగవు అని అందరూ క్షేమంగా వారి గమ్యస్థానాలను చేరవచ్చని సూచించారు.

# నిబద్ధతకు నిలువెత్తు రూపం...

### -హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ

తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 5) వైరా పట్టణంకేంద్రంలో వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణకు ఆదివారం ,ఆత్మీయ అభినందన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అభినందన సన్మాన కార్యక్రమం సందర్భంగా పట్టణంలో అయ్యప్ప స్వామి టెంపుల్ నుంచి రింగ్ రోడ్డు వరకు వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు భట్టి విక్రమార్క సహకారంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు నిస్తోందని అన్నారు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో రాజకీయాలకతీతంగా తనను సన్మానించటం గర్వంగా ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల కు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు వైరా



నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆర్యవైశ్య ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ జయపాల్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్బొర్ర రాజశేఖర్ శీలం వెంకట నర్సిరెడ్డి కొప్పురావూరి వెంకటకృష్ణ నాయుడు వరుణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి డానియల్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు వనమాచిన్ని మిట్టపల్లి మిట్టపల్లి రమణ, నంబూరు శ్రీనివాసరావు,కిరణ్ కొప్పురావురి శబరినాథ్ పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఎల్వోసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 5.ధనమ్మ కుటుంబ సభ్యులకు ఎల్వోసీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపల్లి ధనమ్మకు నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయని. దీనికి సంబంధించిన ఎల్వోసీ చెక్కును ఆదివారం జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి భూపాల్ రెడ్డి అప్పిడి లక్ష్మారెడ్డి ఉన్నారు.



# లచ్చపేట మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

### - ప్రిన్సిపల్ బుచ్చిబాబు

దుబ్బాక ప్రతినిధి, జనవరి05(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ లో 2025-26 సంవత్సరానికి 6 నుండి 10 తరగతులలో ప్రవేశం పొందడానికి ఆన్లైన్ లో జనవరి 6వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రిన్సిపాల్ బుచ్చిబాబు తెలిపారు. ఈ సంధర్బంగా బుచ్చిబాబు మాట్లాడుతూ 6వ తరగతిలో 100 సీట్లకు, 7,8,9,10 తరగతులలో ఖాళీ అయిన సీట్లకు దరఖాస్తులు స్వీకరించి ప్రవేశ పరీక్షతోనే అన్ని సీట్లు భర్తీ చేయబడతాయని, నిర్ణీత సమయంలోపు ఆయా తరగతులకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవా లన్నారు.పూర్తి వివరాలకు పాఠశాలను సంప్రదించాలని ప్రిన్సిపల్ బుచ్చిబాబు తెలిపారు.



# కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ప్రభంజనం

### - కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్

దుబ్బాక ప్రతినిధి, జనవరి05(తెలంగాణ పత్రిక):రాష్ట్రస్థాయి ఇంటర్ డోజో కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు 14 బంగారు పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ జీకేఆర్ గార్డెన్ లో రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొనగా ఐశ్వర్య, వర్షిని, విహాన్, లక్షిత, అర్చన, చరణ్, భవ్య శ్రీ, అక్షిత, అక్షయ, రిషిక్, భరద్వాజ, హర్షవర్ధన్ లు బంగారు పథకాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్




బురాని శ్రీకాంత్ నీ రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, ప్రతాప్ సింగ్, అశోక్, నవీన్ కుమార్, హరి అభినందించారు.

# కోళ్ల వ్యాన్ డి కొట్టడంతో యువకుడు మృతి.

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 5. కోటగిరి మండలంలోని నాగేంద్ర పూర్ గ్రామానికి చెందిన గైని పవన్ ఇంటి నుండి పొలానికి స్ప్రే చేయడానికి ద్విచక్ర వాహనం స్టార్ సిటీ బైకు పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కోళ్ళ ఆటో ఢీ కొట్టడంతో పవన్ కింద పడడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఆయనకు గ్రామస్తుల సమాచారం మేరకు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై



సందీప్ తెలిపారు.

# 30 వసంతాల(1993-94)పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నూతనకల్ జనవరి5 (తెలంగాణ పత్రిక )నూతనకల్ మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ లో చదివిన 1993-1994 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ముప్పై వసంతాలు పూర్తి చేసుకొని మూడవసారి కలుసుకున్నారు. విద్యార్థులు అందరు విద్య,ఉద్యోగ, రాజకీయ,వ్యాపార రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారు.పాఠశాల స్థాయిలో మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకొన్నారు. ఆత్మీయతాను, అనురాగాలు పంచుకొని ఇదే విధంగా ఎప్పటికి కలిసి ఉండాలని కోరుకొన్నారు.అనంతరం కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఉద్యోగం పొందిన పాల్వాయి వీరాస్వామిని సత్కరించారు.ఈ సమ్మేళనం లో నాగం సుధాకర్ రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, కాసోజు మదనచారి,వెంకట్ రెడ్డి,పట్టేటి ఉపేందర్,మాతంగి వెంకన్న, అబ్బాస్,వాసియుల్లా, అనిల్,శ్రీనివాస్ రెడ్డి,రాంరెడ్డి,మల్లేష్,సైదులు,గోడిశాలబిక్షపతి,మల్లేష్,లింగన్న,రామ



న్న,వీరయ్య,రాధకృష్ణ,యాదగిరి,విజయ్,శ్రీనివాస్, అంజయ్య, పన్నాల ఉపేంద్ర, శ్రీదేవి,సరస్వతి, విజయలక్ష్మి,జెరిన, కవిత,పద్మ,జ్యోతి, రాధ,శిరీష,మల్లేశ్వరి పాల్గొన్నారు

# కార్మిక ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 5(తెలంగాణ పత్రిక)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని మరియు వారి సమస్య పరిష్కారించాలని చేపడుతున్న 48 గంటల దీక్షలకు ధర్మ సమాజ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ నుండి పూర్తి మద్దతు తెలియజేస్తూ వారితో కలిసి సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయడానికి పని చేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్, కోశాధికారి కొట్టే ఏసేబు, జిల్లా కార్యదర్శులు బొంకూరు రాజు, మాదాసి కుమారస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బులుసు మురళీకృష్ణ, యువజన నాయకుడు షారుక్ అర్వత్ ఆధ్వర్యంలో బాలింతలకు, వృద్ధులకు పండ్ల పంపిణీ

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 5) బిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కెసిఆర్ ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు ప్రోత్బలంతో ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మరియు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ తాతా మధుసూదన్ బాధ్యతలు స్వీకరించి నేటికీ మూడు సంవత్సరాలు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు బాలింతలకు, ఎన్ఎస్పి క్యాంపు లోని జీవన సంధ్య వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ:లి తమ అభిమాన నాయకుడు ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడిగా పదవి బాధ్యతలు చేపట్టి మరియు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి విజయవంతంగా 3 సంవత్సరాల పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్న తాతా మధుసూదన్ విజయవంతంగా వారి రాజకీయ ప్రస్తావన కొనసాగించాలని ఆకాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు



తెలిపారు.ఈ కార్యక్రమంలో %దీ=ూ% పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ, షారుక్ అర్వత్ గార్లతోపాటు పార్టీ నాయకులు సద్దాం షేక్ మరియు యూత్ విభాగం సభ్యులు మునఫ్, గుత్తా ప్రణయ్, కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, పసునూటి సురేష్, కంచర్ల సాయికుమార్, అభినవ్, నాని, కోనపర్తి గోపీనాథ్, విష్ణు, భరత్ చౌదరి, మనోజ్, ప్రజ్ఞాపూరం గణేష్, అయుబు ఛాయా, రాజు, శ్రీధర్, సన్నీ, అజిత్, చాణిక్య, గోపి, సోహెల్, హిమం, నిజాముద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతులు లక్ష డప్పులజిల్లా రథయాత్రను విజయవంతం చేయండి

### -ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ

ధర్మసాగర్ జనవరి 5 (తెలంగాణ పత్రిక):ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోంపేల్లి అన్వేష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి విచ్చేసి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ప్రపంచం చూడబోతుందని సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7 న ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వెయ్యి గొంతులు లక్ష డబ్బులతో మాదిగ మాదిగ ఉపకులాల మహా ప్రదర్శన హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం న్యాయమైన ఉద్యమం అని మొదటి నుంచి అన్ని వర్గాల అన్ని సంఘాల అన్ని రాజకీయ పార్టీల మద్దతు కలిగిన ఏకైక ఉద్యమం ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం అని ఈ మహా ప్రదర్శనకు అన్ని



వర్గాల కవులు కళాకారులు మాదిగ కళాకారులు డప్పు కళాకారులు తరలివస్తున్నారని ప్రతి మాదిగ ప్రతి ఉద్యమ మద్దతుదారులందరూ ప్రతి ఒక్కరు డప్పు కొనాలి ప్రతి ఇంట్లో డప్పు ఉండాలి అని పిలుపునిచ్చారు.వెయ్యి గొంతులు లక్ష డప్పుల రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ ఎం.ఆర్.పి.ఎస్ వేలేరు మండల అధ్యక్షులు హనుమకొండ మనోజ్ మాదిగ ఎం ఎస్ పి ధర్మసాగర్ మండల అధ్యక్షుడు ఎండి శంశోద్దీన్ వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి నాయకులు పుట్ట నరేష్ మాదిగ నక్క సంజయ్ మాదిగ కె చరణ్ తేజ్ మాదిగ ఏం అనుచరన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిపై కమిషనర్ తో ప్రభుత్వ విప్

వేములవాడ,డిసెంబర్ 05 తెలంగాణ దినపత్రికరాజన్న ఆలయ అభివృద్ధి గురించి ఆదివారం దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్తో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చర్చించారు. అనంతరం రాజన్న స్వామిని దర్శించుకున్నారు. ఇటీవల వీటీడీఏ సమావేశంలోని పలు అంశాలపై చర్చించారు. రానున్న శివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని సూచించారు.



# నేడు జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం రేపటికి వాయిదా

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 5(తెలంగాణ పత్రిక)నేడు వరంగల్కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రేపటికి (మంగళవారం) పరిపాలన పరమైన కారణాల వల్ల వాయిదా వేసినట్లుజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు రేపు (మంగళవారం) ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయానికి రావాలని, తెలిపారు.

# పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలి..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 05: భారతదేశ చరిత్రలో స్త్రీ విద్యను మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు దక్కుతుందని, వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

తమ వ్యవసాయ భూములోనే మామిడి చెట్టు నీడలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. ఆ రోజుల్లో దళితులు శుద్రులు ఎస్సీఎస్టీ బీసీ స్త్రీలను విద్యకు దూరం చేయడానికి మనువాదంతో మనువాదులు ఎన్నో ఆంక్షలు పెట్టిన 1848 పూణేలో స్త్రీల కోసం ఒక మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేశారని అన్నారు. పూలే దంపతులు స్త్రీల కోసం మొట్టమొదటిసారిగా అన్ని కులాలకు ఒకే దగ్గర బడి ఏర్పాటు చేశారని తెలిపారు. మూడు సంవత్సరాలు తిరగకముందే 70 బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత పూలే దంపతులకు మాత్రమే దక్కుతుందని అన్నారు.

విద్యావ్యాప్తికి వారి జీవితాలను పణంగా పెట్టారని, విద్య ఎంత అవసరమో దానిపై వారు ఎన్ని కష్టాలు పడి ఉండొచ్చో వారు స్థాపించిన పాఠశాలలే నిదర్శనమని తెలిపారు. పూలే దంపతులు అణగారిన దళిత బహుజనులకు విద్యను అందించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రశంసించాల్సింది పోయి వారిని ఆ రోజుల్లో బ్రాహ్మణులు మనువాదులు హిందూ ధర్మాన్ని నాశనం చేస్తున్నారని, ఇందు వ్యతిరేక విధానాలు చేపడుతున్నారని తిట్టేవారని అన్నారు. సావిత్రిబాయి పూలే వారి మాటలను పట్టించుకోకుండా స్త్రీల కోసం విద్యను అందించారని అన్నారు. బీసీ సంఘాల కోరిక మేరకు పూలే దంపతులకు భారతరత్న అవార్డును ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నుండి సిఫార్సు చేసి వారి విగ్రహాలను పార్లమెంట్ భవనంలో ఏర్పాటు చేసే ప్రయత్నం



చేస్తామని అన్నారు. రాష్ట్రంలో కూడా ఆమె పేరిట ఒక స్మృతి వనాన్ని నిర్మించి సావిత్రిబాయి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పాఠ్యాంశముగా చేర్చి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఆమె కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు.

# స్విస్ లో కూడా బురఖా బ్యాన్

న్యూఢిల్లీ, జనవరి 3: స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్ని ముస్లిం సంస్థలు, హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5 శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడం నిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్‌లో 2021 ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది. 2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది. బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య, కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇది కాకుండా, మతపరమైన ప్రదేశాలు, ఇతర పవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తన ముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతారు. ఆరోగ్యం, భద్రతా కారణాలు, సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది. కళాత్మక లేదా వినోద కారణాలతో పాటు ప్రకటనల ప్రయోజనాల కోసం వారికి ఈ ఆమోదం మంజూరు చేసింది. సెప్టెంబరు 2022లో కొంతమంది ముస్లిం మహిళలు ధరించే బురఖా వంటి ముఖ కవచాలను నిషేధించాలని స్విట్జర్లాండ్ పార్లమెంటు దిగువ సభ ఓటు వేసింది. జాతీయ కౌన్సిల్ ఈ చట్టానికి వ్యతిరేకంగా 29 ఓట్లతో పోలిస్తే 151 ఓట్లతో ఆమోదించింది. అనేక ముస్లిం సంస్థల అభ్యంతరాలు ఉన్నప్పటికీ రైట్-వింగ్ స్విస్ పీపుల్స్ పార్టీ ఈ చట్టం కోసం ముందుకు వచ్చింది. ఇలా చేయడంలో స్విట్జర్లాండ్ మొదటి దేశం కాదు, ఐరోపాలోని బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్ వంటి దేశాలు కూడా ఇలాంటి ఆంక్షలు విధించాయి. అయితే, ఈ యూరోపియన్ దేశాలలో మత స్వేచ్ఛకు సంబంధించి చాలాసార్లు ప్రశ్నలు తలెత్తాయి. ప్రజా భద్రత పేరుతో చేసిన ఈ చట్టాల ద్వారా ముస్లిం మహిళలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు.

## అత్తను హత్య చేసిన
# అల్లుడి అరెస్ట్..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 05: తనను నిత్యం దూషిస్తోందనే కోపంతో అత్తను హత్య చేసిన అల్లుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఆరో టౌన్ ఎస్సై సురేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బోయిగల్లీలో నివాసముండే సాయమ్మ స్వీపర్‌గా పనిచేస్తుంది. అయితే ఆమె అల్లుడు లక్ష్మణ్‌ను ఆమె నిత్యం దొంగ అని దూషిస్తుండడంతో అల్లుడు లక్ష్మణ్ ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఈనెల 3న అత్త సాయమ్మను రోకలిబండతో తలపై కొట్టి హత్య చేశాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు నగలతో పాటు నగదును తీసుకుని పారిపోయాడు.

సాయమ్మ కుమార్తె సుజాత ఫిర్యాదు చేయగా.. కేసు విచారణ చేపట్టిన పోలీసులు 48 గంటల్లోనే ఛేదించి నిందితుడు లక్ష్మణ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్సై సురేశ్‌కుమార్ తెలిపారు. అలాగే నిందితుడి నుంచి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.



## ఫ్యాషన్ బ్రిలియెన్స్‌తో
# ప్రగ్యా జైస్వాల్

నటి ప్రగ్యా జైస్వాల్ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేస్తోంది మరియు ఆమె స్టైల్ సెన్స్ ఆమెకు పెరుగుతున్న కీర్తిని జోడిస్తుంది. ప్రతి ప్రదర్శనతో, ఆమె తన ప్రతిభను నటనలోనే కాకుండా ఫ్యాషన్‌లో కూడా ప్రదర్శిస్తుంది. ఆమె ఇటీవలి ఫోటోలు ఆమె బోల్డ్ మరియు సొగసైన ఎంపికలను చూపుతాయి, సాంప్రదాయ మరియు ఆధునిక శైలులను మిళితం చేయడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. వర్క్ ఫ్రంట్‌లో, ప్రగ్యా అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఆమె ఇటీవల ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహించిన "ఖేల్ ఖేల్ మే" చిత్రంలో నైనా తన్వర్ పాత్రను పోషించింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అమ్మీ విర్క్ మరియు వాణి కపూర్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సిరీస్ ఫిల్మ్స్ మరియు వాకావో ఫిల్మ్స్ ద్వారా విడుదలైన ఈ చిత్రం పరిశ్రమలో ప్రగ్యా పేరు ప్రతిష్టలు పెరగడానికి దోహదపడింది.

## పింక్ బ్యూటీలో
# శామా మెరుపు మురిపం..

బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్‌స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నెట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఘాటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం టైట్ ఫిట్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పింక్ దుస్తులపై మ్యాచింగ్ యాక్సరసీస్..అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటో పై ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా వదిలింది. మీరు నన్ను చూస్తున్నారా? లేదా? నేనుమీ ద్వారా చూస్తున్నానా! అ ంట చమత్కరించింది. మరి ఎవరు ఎవరి ద్వారా చూస్తున్నారా? కు ర్రాళ్లంతా కామెంట్ బాక్స్‌లో చెప్పాల్సిన సమయం వచ్చేసింది. ఎ లాంటి కామెంట్లు వస్తాయో చూద్దాం. కానీ శామా అందానికి కుర్రాళ్లం తా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లోఎంట్రీ ఇచ్చింది.ఆతర్వాత -మన్..ది డెడ్లీ పార్ట్..బస్తీ..దూమ్ ధడా కా..కాంట్రాక్ట్ ..సెక్సాహోలిక్ లాంటి సినిమాల్లో నటించింది.





## ఇప్పుడు బాలీవుడ్ పై
# కీర్తి సురేష్ ఫోకస్

తెలుగులో నేను శైలజతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. తెలుగులో తక్కువ సమయంలో క్రేజ్ తెచ్చుకున్న భామల్లో కీర్తిసురేష్ ఒకరు. కీర్తి సురేష్..తెలుగు, తమిళం భాషలలో వరుస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో నేను శైలజ తో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది.

బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. అలాగే మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. అలాగే ఇప్పుడు స్టార్ హీరోల ల్లోనూ నటిస్తుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ చేస్తోంది. ఇప్పటివరకు హిందీలో ఆమె నటించిన ఫస్ట్ మూవీ విడుదల కాలేదు. కానీ ఇప్పటికే అక్కడ అవకాశాలు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తుంది. కీర్తి ఫస్ట్ బాలీవుడ్ మూవీ ఇప్పుడు షూటింగ్ జరుపుకుంటుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

చెన్నూర్/జనవరి 5(తెలంగాణ పత్రిక): మందమర్రి లోని గాంధీనగర్ కు చెందిన లాల్ మొహమ్మద్ గొంతు సమస్యతో బాధ పడుతుండగా విషయం తెలుసుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సభ్యులు అండగా నిలిచారు.ఆదివారం బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దీన్. మాట్లాడుతూ బాధితుడు గత కొంత కాలంగా గొంతు సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానికులు సంస్థ సభ్యుల దృష్టికి తీసుకురావడంతో వెంటనే సొసైటీ సభ్యుల సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి ఏమైనా ఇబ్బందులు వస్తే అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అంతే కాకుండా పట్టణంలోని పలు కాలనీల ప్రజలు తమ పరిసరాలలో ఉన్న నిరుపేదలు ఏదైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే సంస్థ దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలిచి సంస్థ



తరపున సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్,రాజు, ఉదారి కుమార్ లు పాల్గొన్నారు

# పేకాట స్థావరాలపై దాడి....

**- రూ. 2,730/- నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం.**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 05 (తెలంగాణ పత్రిక): పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్టేషన్ పరిధిలో గల తెలంగాణ ధర్మకాండ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కలిసి దాడులు నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 2,730/- నగదు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో, బహిరంగ ప్రదేశంలో పేకాట, జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట



వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా జరుగుతుందన్నారు.

# భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూజలు

వేములవాడ,డిసెంబర్ 05 తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణంలోని భీమేశ్వరాలయంలో మన్యసూక్త సహిత రుద్రాభిషేక హవనం నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస పాల్గొన్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సిఎం భట్టికి తప్పిన పెను ప్రమాదం

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 5(తెలంగాణ పత్రిక)డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వరంగల్ పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది వరంగల్ వెళుతున్న క్రమంలో జనగామ లోని కళా తోరణం వద్ద బట్టి కాన్వాయ్ లోని ఒక పోలీసు వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాద ఘటనలో ఎస్సై చెన్న కేశవులు డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు ప్రాణాపాయం తప్పడంతో అధికారులు వదిలి ఊపిరి పీల్చుకున్నారు గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.



# రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

వేములవాడ,జనవరి 05 తెలంగాణ దినపత్రికరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కమిషనర్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడె మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేశారు.



# లంబాడిపల్లేలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**-బహుమతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్..**

చిగురుమామిడి, జనవరి05(తెలంగాణపత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ పోటీల్లో మహిళలు 13మంది పోటీలో పాల్గొని సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. మహిళలు వేసిన ముగ్గులు గ్రామస్తులు ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేశాయి.ఇందులో మొదటి బహుమతి వేముల రోజా,రెండవ బహుమతి కయ్యు మౌనిక,మూడో బహుమతి ఆది పూజిత,నాలుగో బహుమతి ఎనగందుల అక్షిత,ఐదవ బహుమతి కయ్యం శ్రీనిక బహుమతులను గెలుచుకున్నారు.గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డం శ్రీలత,వివోఏ వడియాల కవిత,మహిళలు గంజి మనవ్వ, వేముల పద్మ,చెందబోయిన మంజుల,నాయకపు హేమ, కొక్కుల మమత,దాసరి పూజ, ఆది మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ



ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుడు ముద్రకోల మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్,పాలకేదనం చైర్మన్ ఐరెడ్డి అనంతరెడ్డి,ఐరెడ్డి రాజిరెడ్డి, చందబోయిన రాజు,హనుమన్ల కనకారెడ్డి,చందబోయిన పరశురాములు యాదవ్,చందబోయిన రాజు వేముల సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ బండారిపల్లి రాజు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో సీఎం ను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆకారపు అరుణ్ పటేల్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక )మన్నె సుబ్రహ్మణ్యంకు నివాళి అర్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు ఇటీవల కాలం చేసిన మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం రేవంత్‌రెడ్డి మందముల పరమేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం పెద్ద కర్మ ఆదివారం చర్లపల్లిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో జరిగింది. పెద్ద కర్మకు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన "నాట్య అంజలి ' కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 5( తెలంగాణ పత్రిక) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విమల నీలం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన " నాట్య అంజలి" ని సమర్పించారు. మూషిక వాహన, వినాయక కౌతం , బాలకనకమయ, ఒకపరి కొకపరి, లలిత నీరాజనం, జనుత శబ్దం, లక్ష్మి అష్టకం, భో శంభో, జతిస్వరం, నాగస్తుతి, రామాయణ శబ్దం అంశాలను శాన్వి, దీత్య, లౌక్య, జాగృతి, వినీషా, సాహిత్య, లిఖిత, ఇషితా,సోహాన్,తనిషి, శ్లోక, మొదలైనవారు ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువులు ప్రసన్న రాణి నభట్ లాఖాని విమెన్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్, డాక్టర్ రజని మల్లాది రైటర్, నిహారిక రెడ్డి విచ్చేసి కళాకారులను అభినందించారు.



# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి నూతన సంవత్సర క్యాలెండర్ని బహుకరించిన బీరప్ప గడ్డ కుమ్మరి సంఘం సభ్యులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5 (తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ కుమ్మరి సంఘం సభ్యులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ... సంఘం క్యాలెండర్ ని బహూకరిస్తూ కుమ్మరి సంఘం అభ్యున్నతికి వారి సంఘం భవనానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం ఉండాలని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి భానుచందర్ కోశాధికారి కుమార్ వారి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నారపల్లి కట్టమైసమ్మ దేవాలయం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 5 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రజలకు భద్రత లేని విధంగానే దేవుళ్ళకు కూడా భద్రత లేకుండా అనునిత్యం ప్రజల పూజలు అందుకునే గుళ్ళు గోపురాలను ఇష్టారీతిన ధ్వంసం చేస్తున్నారు.మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ నారపల్లిలో పురాతన కట్ట మైసమ్మ ఆలయాన్ని దన కాంక్షతో నవాబ్,సర్దార్ లతో పాటు వ్యాపారులు బిక్షపతి ముసుగులో ఉన్న కొంత మంది హిందువులు కూడా కూల్చి వేయడం జరిగింది..
ప్రజలను బయ భ్రాంతులకు గురి చేసే విధంగా మేకలను వదించి విగ్రహాల్ని తొలగించడం జరిగింది.కోర్టు కేసుల్లో ఉన్నటువంటి భూమిలో ఇష్టారీతిన దేవుళ్ళను అవమానించేలా చేసిన వారిపై



కఠినంగా శిక్షించాలి.

# మన్నె సుబ్రహ్మణ్యంకు నివాళి అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి,వేం నరేందర్ రెడ్డి,

**-సీఎంతో పాటు పాల్గొన్నపరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక ) ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు ఇటీవల కాలం చేసిన మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం రేవంత్‌రెడ్డి వేం నరేందర్ రెడ్డి నివాళి అర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం పెద్ద కర్మ ఆదివారం చర్లపల్లిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో జరిగింది. పెద్ద కర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై మన్నె సుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మన్నె



సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలిశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు సీఎం రేవంత్‌రెడ్డి వెంట ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ బొంతు రాంమోహన్ మాజీ ఏమ్మెల్యే సుదీర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చెల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ కందికంటి అశోక్ గౌడ్, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,సీత రామ్ రెడ్డి ,టి జి కే మూర్తి,పావని రెడ్డి,ఆకారపు అరుణ్ పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5 ( తెలంగాణ పత్రిక ) నాచారం రాగవేంద్ర నగర్ లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



# కార్పొరేటర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మనీ మంజరి సాగర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5 ( తెలంగాణ పత్రిక )ఆదివారం బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మనీ మంజరిసాగర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి సింగిరెడ్డి పద్మా రెడ్డి 5 డివిజన్ కార్పొరేటర్ కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఇందులో కార్పొరేటర్ చీరాల నరసింహ బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సమత యాదవ్ సంఘ సహాయ కార్యదర్శి కలకుంట్లగౌతమి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కమిటీ చీఫ్ అడ్వైజర్ తోటకూరి లక్ష్మీ జంగయ్య అడ్వైజర్ రాపోలు సువర్ణ సింగిరెడ్డి మంగమ్మ ఎక్స్ వార్డ్ నెంబర ప్రధాన కార్యదర్శి డి విమల వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ చేసే సైబర్ నేరగాళ్లు నుండి బీ కేర్ ఫుల్..!

### -జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)

సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలితెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 05:సైబర్ నేరగాళ్ళు స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్మెంట్ /పెట్టుబడి పేరుతో మీతో పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి మిమ్మలను ప్రలోభ పెట్టి మీ బ్యాంకు అకౌంట్ నుండి సర్వం దోచేస్తారు, జాగ్రత్త.ఈలాంటి సంఘటన నల్గొండ 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసు లో ఒక బాధితుడుకి సుమారు 2 కోట్ల రూపాయలు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్మెంట్ చేయించి నకిలి అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్లు మోసగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున ఇలాంటి ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు మరియు పంపే మెసేజ్ లు నమ్మి మోసపోవద్దని, సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాల పై 1930 కి కాల్ చేయడం




లేదా%ష్ట్రిజూం://ఒఒఒ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఱ.ఱఅ%/ వెబ్సైట్ లో నమోదు చేయడం లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఎస్పి చూచించారు .

# సీసీ రోడ్డు పనులలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో సుమారు 54 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ వెన్నెల గౌడ్ , ఏఈ వినీత్ రావు సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ చేయాలని నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్ పాటించే విధంగా పర్యవేక్షణ ఉండాలని, నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం కాలనీ వాసులు కార్పొరేటర్ గారికి ఎన్నో సంవత్సరాల నుంచి కలగా మిగిలిపోయిన సిసి రోడ్లు వేయించినందుకు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో %ఱజు% వెన్నెల గౌడ్ ,%ూవ% వినీత్ రావ్



,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కోకొండ జగన్నామాంజనేయులు, శ్యామ్, నాగరాజు, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు కొండయ్య సభ్యులు ,శ్రీహరి రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఐలయ్య, మనోహర్రావు, అంజయ్య, సత్యనారాయణ, నాగేశ్వర శర్మ, ఉపేందర్,లోకనాథం మొదలగు వారు పాల్గొన్నారు

# లక్ష డప్పులు-వెయ్యి గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

### - చిగురుమామిడిలో కలబృందానికి ఘన స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు..
### -ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాకళ ప్రదర్శన..

చిగురుమామిడి,జనవరి 05(తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులా మహాకళ ప్రదర్శనకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు,వెయ్యి గొంతుల హైదరాబాద్ లో జరిగే మహాకళ ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి విచ్చేసిన వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కళా బృందానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ చిగురుమామిడి మండల అధ్యక్షులు దొబ్బల బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహోత్తరకార్యక్రమానికిశ్రీకారంచుట్టడంజరిగిందన్నారు.ఇప్పటికైన



– రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 30సంవత్సరాల మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు,లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు,జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్,బోయిని సమ్మయ్య,కళామండలి మహిళా నాయకురాలు దండు వరలక్ష్మి,సౌందర్య,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కాథ మల్లయ్య,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చెంచల నవీన్,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎడెల్లి సంపత్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లాల రమేష్,ఎంఎస్పి సీనియర్ నాయకులు ఆది మల్లయ్య,ఎమ్మార్పీఎస్ చిగురుమామిడి మండల నాయకులు కాత తిరుపతి, జిల్లాల నాంపల్లి,ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకము గంగ నరేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని శ్రీనివాస్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రతి గ్రామం నుండి డబ్బుతో పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని దెబ్బల బాబు కోరారు.

# రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక)మల్లాపూర్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బండారి నీలం రెడ్డి, మల్లాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యతతో యాదవులు అభివృద్ధి సాదించాలి

### -షీప్స్ అండ్ గోట్స్ డెవోలప్ మెంట్ తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్-దూదిమెట్ల బాలరాజు యాదవ్

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 05:ఐక్యతతో యాదవులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి సాదించాలని తెలంగాణ స్టేట్ షీప్స్ అండ్ గోట్స్ డెవోలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పిలుపునిచ్చారు.అఖిలభారత యాదవ సంఘం మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండరును యాదవ రాష్ట్ర విద్యావంతుల వేదిక కోఆర్డినేటర్ డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్ తో కలిసి ఆదివారం ఆయన ఆవిష్కరణ చేసి మాట్లాడారు.ఎవరికీ నష్టం చేయని జాతి యాదవులదని, జాతి సమగ్రతకు విద్య, రాజకీయ ఆర్థిక చైతన్యంఎంతోముఖ్యమన్నారు. ఆ దిశగా తన వంతు సహకారం అందిస్తానన్నారు.కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం భవన నిర్మాణానికి పది లక్షలు సాయం చేసేందుకు నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి ని కోరినట్లు పేర్కొన్నారు.వివిధ రంగాలలో ప్రాముఖ్యత చాటుతున్న




యాదవ్ కులస్తుల వివరాలు సేకరించి 20 ఏండ్లు గా యాదవ సంఘం క్యాలెండరు రూపొందిస్తున్న క్యాలెండరు రూపకర్త జంగా లక్ష్మణ్ యాదవ్ ని అభినందించారు.కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దారం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ చిమట మదార్, మాజీ జడ్పీటీసీ మట్టపల్లి సైదులు యాదవ్, కౌన్సిలర్లు మలగ రమేష్, చల్ల నాగమ్మ వెంకన్నయాదవ్ డిబీఆర్ యాదవ్, కృష్ణ, బిక్షం, పెద్దిబోయిన వెంకటరమణ. చిర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిజిఆర్ ఆత్మీయ కుటుంబ సమ్మేళనం...



హైదరాబాద్ జనవరి 05,తెలంగాణ పత్రిక : కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని "హరిత పరివారం ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమాన్ని హనుమాస్పల్లి గ్రామంలోని ఎర్త్ సెంటర్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ తదుపరి కార్యక్రమాలకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ కుటుంబ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ పరిచయ కార్యక్రమం చేసుకొని సతీ సమేతంగా ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు, బతుకమ్మ



సంబరాలు, పిల్లలు పతంగులు ఎగురవేసి గేంతులు వేశారు. అనంతరం భోగి మంటలు వేసి పండుగ వాతావరణంలో తమ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పురుషోత్తం రెడ్డి , కె. లక్ష్మా రెడ్డి, కె. లీల లక్ష్మారెడ్డి, దిలీప్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి,శివప్రసాద్ రావు, తులసి రావు, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నమయ్య, రాజేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, స్టాఫ్ సభ్యులు ఉమామహేశ్వర్ రెడ్డి, అన్నమయ్య, అనుదీప్, కోటి, నగేష్, లక్ష్మీ ప్రసన్న, హరిత మరియు అంధరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాయలనికి దగ్గర బెల్ట్ షాపులను తొలిగించాలి-భూపతి ప్రవీణ్

### -మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురైవుతున్న పట్టికంచుకొని వైనం

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 5)కమలాపూర్ మండల పరధిలో భీంపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం కీ ఎదురుగా ఉన్న బెల్ట్ మద్యం షాప్ నీ తొలగించాలనీ డిమాండ్ చేస్తున్నాం.నిత్యం జనాలు సంచరించే ప్రాతం ముఖ్యంగా మహిళల లకు ఇబ్బందులు తలేత్తున్న నేపథ్యంలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటలకు వరకూ మందు బాబులతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది.స్కూల్ కీ మరియు దేవాలయాలకు దగ్గర ఎలాంటి బెల్ట్ మద్యం షాప్ లు నిర్వహించకూడదు అని స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని పట్టించు కోకుండా డబ్బు సంపాదనే ధ్యేయంగ విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ మద్యం షాప్ లను నిర్వహిస్తున్నారు.అధికార పార్టీ అండదండలు, గత ప్రభుత్వ



అండదండలు,కొంతమందిఅధికారులఅండదండలతోనిర్వాహకులుచెలరేగిపోతున్నారు.ఇప్పటికి అయినా ఉన్నత అధికారులు బెల్ట్ షాప్ పైన చర్య తీసుకొని హనుమాన్ దేవాలయం ప్రాంతం లో ఉన్న బెల్ట్ షాప్ నీ తొలగించవల్సింది గా అధికారులనూ భీంపల్లి గ్రామ ఆడపడుచుల పక్షాన ప్రజానీకం పక్షాన కోరుతున్నారు.

# నక్సల్స్ కార్యకలాపాలపై సైనికులకు అవగాహన

భద్రాచలం జనవరి 5 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆపరేషనల్ రేంజ్ కొంటా, సూరజ్ పాల్ఈ సందర్భంగా కిస్టారామ్ యాక్సిస్‌నువర్మసందర్శించారుఎఫ్ఓబిడబ్బుమార్క 2023లో నిర్మించబడింది,ఎఫ్ఓబి సలాటోంగ్ మరియు ఫీల్డ్ హాస్పిటల్అలాగే కిస్టారామ్ ను సందర్శించి సైనికులతో కలిసి వెళ్లారు.కోర్టును నిర్వహించడం ద్వారాకమ్యూనికేట్ చేయబడింది మరియుప్రస్తుతం కొనసాగుతోందినక్సల్స్.కార్యకలాపాలపై సైనికులకు అవగాహన కల్పించారుబలవంతం మరియు బలవంతం ద్వారా నిరంతర పౌర చర్యనిర్వహించబడుతున్న కార్యక్రమాల గురించిసమాచారాన్ని పొందండిమరియు అక్కడ ఉన్న గ్రామస్తులతో సంభాషించారు మరియుఈ సందర్భంగా సమాచారం,సమస్యలను అడిగి




తెలుసుకున్నారుడిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సర్ డబ్బుమార్క మరియుసలాటోంగ్ మరియు గ్రామాలలో విద్యుత్ మరియు జియో టవర్ల సంస్థాపనగ్రామస్తులకు ఉచిత ఆరోగ్య సంబంధిత ఆరోగ్య సౌకర్యాలువిచారణకు సంబంధించి నిర్వహించిన వైద్య శిబిరానికి సంబంధించిశారీరక సమస్యలపై అవగాహన కల్పించి వారికి అవగాహన కల్పించారుదీన్ని అధిగమించేందుకు సీఆర్పీఎఫ్ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది.సమీప భవిష్యత్తులో శిబిరం మరియు సివిక్ గురించి సమాచారాన్ని అందించారుయాక్షన్ ప్రోగ్రామ్ కింద, క్రీడలు, వైద్య పరీక్షలు,సైకిల్ పంపిణీ, దుస్తులు మరియు వృత్తి శిక్షణవృత్తి శిక్షణ) వంటి– కంప్యూటర్, సంగీతంసిఆర్పిఎఫ్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ గురించి అనేక కార్యక్రమాలుఅమలు చేయబడుతుంది. అప్పుడు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్.నూతనంగా నిర్మించిన గ్రామం అమపెంటలో శ్రీ సూరజ్ పాల్ వర్మపాలచల్మ నుంచి రోడ్డు నిర్మాణపనులుకొనసాగుతున్నాయికూడా తనిఖీ చేశారు. ఈ కాలంలో శ్రీ దీపక్కుమార్ శ్రీవాస్తవ కమాండెంట్ 212 బిఎన్, శ్రీ విజయ్ శంకర్కమాండెంట్ 217 బిఎన్ ఇతర అధికారులు మరియు సబార్డినేట్లు.

# నాగార్జున నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సీసీఎస్ అధ్యక్షుడు ఏంపల్లి పద్మా రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక )నాగార్జున నగర్ లో అనధికారికంగా ఏర్పాటుచేసిన చర్చి మూలంగా ఇబ్బందులు పడుతున్నామని చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం స్థానిక కుటుంబాలు నాగార్జున సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.అనధికార చర్చి ఏర్పాటుపై



చర్యలు చేపట్టాలని కోరుతూకుషాయిగూడ స్టేషన్ హౌస్ అధికారి అంజయ్య తో మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సి సి ఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, నాగార్జున నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నామాల కృష్ణ, యావపురం రవి, ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి, సిద్ధిక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో సహస్ర మన్యుసూక్త సహిత అభిషేకం

వేములవాడ, జనవరి 05 తెలంగాణ దినపత్రిక లోక కల్యాణార్థం పుష్య శుద్ధ షష్ఠి ఆదివారం (పుష్యార్కం) పర్వదినం సందర్భంగా వేములవాడ నగర బ్రాహ్మణ కుటుంబాల ఆధ్వర్యంలో స్థానిక భీమేశ్వరాలయంలో వెలిసిన అశ్వర్థ నారాయణ సహిత శ్రీఆంజనేయ స్వామివారికి సహస్ర మన్యుసూక్త సహిత అభిషేకం చేశారు. హవనం, శ్రీ భీమేశ్వర స్వామి వారికి శతరుద్రాభిషేకం,అన్న పూజ కార్యక్రమాలతోపాటుగా లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా చేశారు.



# 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జనవరి 5వ తేది నుండి 8వ తేది వరకు నాలుగు రోజులపాటు కాకినాడలో జరగనున్నాయి. ఎ.పి యు.టి.ఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు స్వర్ణోత్సవ మహాసభలుగా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఐదు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాప్రస్థానం గురించి క్లుప్తంగా మననం చేసుకుందాం. 1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన ఎ.పి యు.టి.ఎఫ్ తెలుగు నాట ఉపాధ్యాయ ఉద్యమంలో నూతన మార్గదర్శనం చేసింది. అప్పటి వరకు ప్రాంతాల వారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా, కేడర్ల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యమాన్ని సంఘటితం చేస్తూ అన్ని మేనేజ్‌మెంట్లు, క్యాడరు ఉపాధ్యాయులను సంఘటిత పరచి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా యుటియఫ్ ఏర్పడింది. అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ కర్తవ్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పని చేయాలన్నది యుటియఫ్ ఆశయం. ఈ ఆశయాలు, లక్ష్యాలు రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ ఆదర్శమయ్యాయి. మార్గనిర్దేశం చేశాయి. తొలి తరం నాయకత్వం త్యాగాలు, క్రమశిక్షణ, పోరాటాలు, నిర్మాణ పద్ధతులు, మహాసభలు సాధించిన ఘన విజయాలు యువ కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఉద్యమంలోకి ఆకర్షించాయి. ఏ ఏటికాయేడు సంఘ సభ్యత్వం గణనీయంగా పెరిగి పాతికేళ్ళ నాటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఇరవై వేల సభ్యత్వాన్నికి చేరుకొని 23 జిల్లాల్లో విస్తరించింది. ఈ 5 దశాబ్దాల నాటికి తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేలకు పైగా సభ్యత్వంతో కలుపుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షా యాభై వేలు పైగా సభ్యత్వం దాటింది. 2014 తర్వాత ఏర్పడిన ప్రస్తుత నవ్యాంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలోనూ శాఖలు, లక్షకు పైగా సభ్యత్వంతో రాష్ట్రంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా నిలిచింది. ఉపాధ్యాయ ఉద్యమంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయ ఉద్యమానికే మార్గదర్శకంగా నిలిచింది. రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ ఉద్యమం పోరాడి సాధించుకున్నవే. ఈ పోరాటాలను ఎ.పి యుటియఫ్ స్వతంత్రంగాను, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్లు, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్, భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు, మున్సిపల్ టీచర్ల జీతాలు 010 పద్దుతో చెల్లింపు, ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ విధానం, ఉమ్మడి సర్వీసు రూల్సు సాధన కోసం యుటియఫ్ స్వతంత్రంగాను, సమైక్యంగాను ఉపాధ్యాయ ఉద్యమాలలో అగ్ర భాగాన నిలిచి పోరాడింది. రాష్ట్రంలో కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ యుటియఫ్ విభిన్న పద్ధతుల్లో ఉద్యమాలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నది. యుటియఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించిన పదహారు విద్యా వైజ్ఞానిక మహాసభలు సంఘ విస్తరణకు తోడ్పడ్డాయి. ఈ మహాసభల్లో పాలక, ప్రతిపక్ష నేతల ప్రసంగాలు, ప్రముఖ వక్తలు, సంఘ నాయకత్వం స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఆహుతులైన యువ ఉపాధ్యాయులను ఆకర్షించి, అనేక ప్రాంతాల్లో ఉద్యమం విస్తరించడానికి దోహదపడింది. ఆశయ నిబద్ధత కలిగిన కార్యకర్తలు అధికంగా ఉన్నందున యుటియఫ్ దిన దిన ప్రవర్ధమానమైంది. యుటియఫ్ పుట్టుకకు, పెరుగుదలకు సుస్థిరతకు అవిశ్రాంత కృషి చేసిన, చేస్తున్న నాయకత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉంది. సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయ ఉద్యమ విస్తరణ లక్ష్యంగా స్వచ్ఛందంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసి సంఘంలో హోల్‌టైమర్లుగా పనిచేస్తున్న నాయకత్వం వుంది. ఉపాధ్యాయులతో నిత్య సంబంధాలు కలిగి, నాయకత్వం కింద సుశిక్షుతులైన సైనికుల వలె పని చేస్తున్న జిల్లా, మండల, పట్టణ శాఖలు కార్యకర్తలే యుటియఫ్ అభివృద్ధికి ప్రధాన మూలం. సంఘ అధికార పత్రికగా 'ఐక్య ఉపాధ్యాయ' 1975లో ప్రారంభించబడింది. ఇందులో ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలతో పాటుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల ద్వారా ఉపాధ్యాయులు చైతన్య వంతులయ్యారు. పత్రిక ద్వారా యుటియఫ్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు, ప్రాతినిధ్యాలు సామాన్య ఉపాధ్యాయునికి సైతం చేరువయ్యాయి. సంఘ డైరీ తొలుత 1980లో ప్రారంభించబడింది. రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామ అధ్యాపక దర్శిని ముద్రించబడింది. ఐక్య ఉపాధ్యాయ ప్రచురణల పేరుతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ ప్రశ్నాపత్రాల పుస్తకాలు అందించబడుతున్నవి. అవి ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నాయి. యుటియఫ్ ఆధ్వర్యంలో 'అకడమిక్ సెల్' స్థాపించి విద్యా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తున్నది. ఉపాధ్యాయ సంక్షేమ పథకాన్ని ప్రకాశం, తూర్పుగోదావరి, నెల్లూరు తిరుపతి జిల్లాలలో ప్రారంభించి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది. యుటియఫ్ స్థాపించిన నాటి నుండి విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూనే ఉన్నది. సంఘ స్థాపన రోజుల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అనేక రూపాలలో యుటియఫ్ నిరసన తెలిపింది. నిర్బంధ డిపాజిట్, నిర్బంధ రిటైర్మెంట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లో సంఘ కార్యకర్తలు అనేక నిర్బంధాలకు గురయ్యారు. ఇటీవల వరకు జరిగిన సిపిఎస్ రద్దు పోరాటాల్లో సైతం యుటియఫ్ నాయకత్వం, కార్యకర్తలు అనేకమార్లు అరెస్టయ్యారు. 1976 నుండి శాసనమండలిలో యుటియఫ్ బలపరచిన పలువురు ఉపాధ్యాయ అభ్యర్థులు శాసనమండలి సభ్యులుగా ఎన్నియ్యారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ యుటియఫ్ ఉద్యమానికి అండగా ఉన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, ఉపాధ్యాయుల విరాళాలతో శాసన మండలికి ఎన్నికై అందరికి ఆదర్శంగా నిలిచారు. యుటియఫ్ కృషి ఫలితంగా 2000 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్ఐ) ఏర్పాటైంది. వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో జాతీయ స్థాయి ఉద్యమాల్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అగ్ర భాగాన నిలిచింది. నాటి నుండి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ఎస్‌టిఎఫ్ఐ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ స్థాయి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నదిలా యుటియఫ్ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు.

# చదువులే అంతంత మాత్రం... వసతులు నీల్

- డ్రింకింగ్ వాటర్ లేక విద్యార్థులు అవస్థలు ?
- మధ్యాహ్నం భోజనం సమయాన చేతిపంపే దిక్కు !
- నిధులన్నీ మింగేసి మధ్యలో పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- డ్రింకింగ్ వాటర్ కోసం ఎదురుచూస్తున్న గిరిజన బిడ్డలు
- మా బడులకు వసతులు కల్పించండి ? విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలలో డ్రింకింగ్ వాటర్ కల కలైనా !
- ఎమ్మెల్యే దత్తత గ్రామంలో బడి పిల్లల గోస







అశ్వారావుపేట జనవరి 5 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అటవీ ప్రాంతాల్లో గిరిజన బిడ్డలకు సైతం( డ్రింకింగ్ వాటర్) మంచినీరు శుద్ధి చేసి అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక నిధులతో పాఠశాలలకు నిధులు కేటాయించడం జరిగింది ఇటువంటి నిధులను కొందరు మింగేసి పాఠశాలల్లోని పనులను అర కోరి గాని వదిలేయడంతో నేటికీ చేత పంపు దిక్కంటూ గిరిజన బిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అశ్వరావుపేట మండలంలోని చిన్నాపురం మరియు కోపన్న గూడెంలోని పాఠశాలల్లో ఐసిడిఈ నిధులతో లక్షల రూపాయలను విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి నిధులు పూర్తిస్థాయిలో కాంట్రాక్టర్లు మింగేసి పనులను అర కోరిగాన్ని చేసి వదిలేయడంతో ఆయా పాఠశాలలో ఉన్న పిల్లలు డ్రింకింగ్ వాటర్ లేక అనేక అవస్థలకు గురవుతున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. నిధులు మంజూర అయ్యి సంవత్సరం కావస్తున్న పనులు మాత్రం జరగకపోవడం దురదృష్టకరంగా ఉందని ఎమ్మెల్యే దత్తత గ్రామమైన చిన్నాపురంలోనే ప్రభుత్వ ప్రాథమిక గిరిజన పాఠశాల మరియు గోపన్న గూడెం లోని ప్రభుత్వ ప్రాథమిక గిరిజన పాఠశాల నందు కాంట్రాక్టర్లు నిధులు మింగేయటం ఓ చర్చనీయాంసంగా మారింది. గత కొన్నాళ్లుగా పట్టణానికి దూరంగా పల్లెటూర్లో గిరిజనులు నివసించడం డ్రింకింగ్ వాటర్ కి నోచుకోలేని స్థితిలో పెద్దవారు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు మారి ఎందరో ప్రజాప్రతినిధులు మారినప్పటికీ నేటికీ డ్రింకింగ్ వాటర్ పిల్లలకు



సైతం దక్కే పరిస్థితి కనిపించడం లేదంటూ సాక్షాత్తు గిరిజన అధికారి తీరని తప్పుపడుతున్నారు. నిజానికి కోట్ల రూపాయలను ప్రభుత్వం గిరిజన సంక్షేమ కోసం వినియోగిస్తున్నామని అధికారులు కాకి లెక్కలు చెప్తున్నారే తప్ప ఎక్కడ కూడా అమలు కావడం లేదని కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిధులను గోల్ మాల్ చేసినప్పటికీ స్పందించే పరిస్థితి లేదని గిరిజనులు అధికారులపై మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గిరిజన పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు అన్ని వసతులను సమకూర్చాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిధులను కేటాయించడం అటువంటి నిధులు దారి మళ్ళించడం పై అధికారులు స్పందించకపోవడం తెలంగాణలో దురదృష్టకరంగా మారిందని కొందరు కాంట్రాక్టర్లు తమ పనులు కోసం పార్టీలు మారి అధికార పార్టీ వైపు ప్రయాణం చేయటంతో ఎమ్మెల్యేలు సైతం కాంట్రాక్టర్లను మందలిచ్చే పరిస్థితి లేకుండా పోతుందని దీనివల్ల అమాయక గిరిజన బిడ్డలు నష్టపోతున్నారని కొందరు రాజకీయ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి లక్షల రూపాయలను మింగేసి డ్రింకింగ్ వాటర్ సైతం అందించలేని కాంట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డ్రింకింగ్ వాటర్ మిషన్లను పాఠశాలల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు మీడియా ముఖంగా తెలుపుతున్నారు.

# హైదరాబాద్ ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం..



సింగరేణి ఆధ్వర్యంలో యుపిఎస్సి సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20మంది అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వం సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడిన బీహార్ రాష్ట్రం నుండి అనేకమంది సివిల్స్ కు ఎంపిక అవుతున్నారని, ఇక్కడ కూడా అలాంటి సహకారం అందించాలని ఆలోచనతోనే ప్రజా ప్రభుత్వం సివిల్ అభ్యర్థులకు సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇచ్చినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే, కోర్టులో కేసులు వేస్తూ విపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని సీఎం అసహనం వ్యక్తం చేశారు. సివిల్ సభ్యతలకు తాము చేసేది ఆర్థిక సాయం కాదని, ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని సీఎం సూచించారు. కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే, తప్పక విజయం వరిస్తుందని సీఎం అన్నారు. సివిల్స్ ఇంటర్వ్యూ కి వెళ్లే ప్రతి ఒక్కరూ(20 మంది) సెలెక్ట్ అవ్వాలని సీఎం ఆకాక్షించారు.

# భద్రత మీ జీవితానికి సురక్ష... ప్రమాదారహిత కమీషనరేట్ గా మార్పుకు అందరం సహకరించాలి...

రోడ్డు భద్రత నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలి:పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా... కమిషనరేట్ లో 5కే రన్ ప్రమాద రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో 5కే రన్ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సీఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి సిపి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి,5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు,సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా...గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కే రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ...వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని,వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి తెలిపారు. 5కే రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,పెద్ద పెల్లి ఏసిపి జి కృష్ణ,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్,సుందర్రావు, ట్రాఫిక్




ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ,లు కమీషనర్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ మినర్వా హోటల్ లో భారీ అగ్నిప్రమాదం...

- హిమాయత్ నగర్ లో ఉన్న మినర్వా హోటల్ లో అగ్నిప్రమాదం
- కిచెన్ లో ఎగసిపడిన మంటలు
- పరుగులు తీసిన కస్టమర్లు, హోటల్ సిబ్బంది

హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని మినర్వా హోటల్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కిచెన్ లో మొదలైన మంటలు వేగంగా వ్యాపించడంతో కస్టమర్లు, హోటల్ సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. హోటల్ నుంచి బయటికి పరుగులు తీశారు. అగ్నిప్రమాదం కారణంగా హోటల్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలముకుంది. దాంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన మంటలు ఇప్పటికీ అదుపులోకి రాలేదని తెలుస్తోంది. నారాయణగూడ పోలీసులు ఈ ఘటనకు కారణాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.



# పరిమళించిన మానవత్వం....

**-బ్రెయిన్ డెడ్ అయిన కానిస్టేబుల్ పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి అవయవ దానానికి సహకరించిన కుటుంబ సభ్యులు,**

**-అవయవదానం ద్వారా మరొక మనిషికి ప్రాణం పోయడం ఎంతో గొప్ప విషయం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక)రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కందుకూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించిన పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి శరీర అవయవాలను కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో దానం చేశారు. తమ కుటుంబ సభ్యుడు ఇక లేరనే బాధలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న ఇతర ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. డిసెంబర్ 28 వ తేదీన డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా రాత్రి పది గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తలకు బలమైన గాయాలు తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.వెంటనేచికిత్సనిమిత్తంమలక్పేటయశోదఆసుపత్రితీసుకెళ్ళగాచికిత్సపొందుచూశనివారంమరణించారు.ప్రశాంత్ రెడ్డి అవయవాలను తండ్రి రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి, భార్య సౌమ్య జీవన్ దాన్ కు కిడ్నీలు, కాలేయం అప్పగించారు. తమ బిడ్డ ప్రాణం పోయిన బాధను తమ గుండెల్లో దాచుకుని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు రావడాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఐపిఎస్ అభినందించారు. మృతుని కుటుంబాన్ని శాఖాపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఆర్గాన్ డొనేషన్ చేసిన వారు భౌతికంగా మరణించినప్పటికి జీవించి ఉన్నట్లేనని, అవయవదానం ద్వారా మరొక మనిషికి ప్రాణం పోయడం ఎంతో గొప్ప విషయం అని కమిషనర్ పేర్కొన్నారు. ఉప్పల్ లో ఆదివారం జరిగిన కానిస్టేబుల్ ప్రశాంత్ రెడ్డి అంత్యక్రియల ఖర్చులకు కమిషనర్ గారు 90 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ గారి తరపున మహేశ్వరం ఏసిపి లక్మికాంత రెడ్డి హాజరై ప్రశాంత్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఇన్స్పెక్టర్ సీతారాం, రాచకొండ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి, రాచకొండ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సువర్ణ, బ్యాచ్ మెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాఖాల చెరువు రబీ ఆయకట్టుకు సాగు నీరును విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**-పాఖాల ఆయకట్టు రైతులకు రబీ సాగుకు పూర్తి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం**

**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట జనవరి 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి పాకాల చెరువు కింద రబీ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.ఈరోజు (యాసంగి) రబీ పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు తూములకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అనంతరం తూముల వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి నీటిని విడుదల చేయడం జరిగింది ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... ఈ రబీ సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు ఏదైతే దేవాదుల పైప్ లైన్ ద్వారా దాదాపు 90 రోజులు పాటు మోటార్ల ద్వారా నీటిని పోయించలనే సంకల్పంతో 10 రోజుల నుండి మోటార్ల ద్వారా నీటిని పంపిస్తున్నమని అన్నారు...దాదాపు 220 కోట్లతో పాఖాల చెరువు కాలువల శాశ్వత నిర్మాణ మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించండం ప్రభుత్వం వద్ద మంజూరు దశలు ఉన్నాయని వచ్చే సిజన్ వరకు పనులకు ప్రరంభించుకోవడం జరుగుతుంది అని వేలాది మంది రైతుల.చిరకాల కోరిక తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ..ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే వర్షాకాలం మొదలు వచ్చే తుపాను ప్రభావం వలన ఇబ్బంది కలగకుండా తక్కువ రోజుల పంటగల విత్తనాల్ని వారి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 232 వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళ్లిన మాల సమర్పించిన ఏసూరి బాల పోచయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5( తెలంగాణ పత్రిక) ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 232వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు ఏసురి బాలపొచ్చయ్య జ్ఞాన పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో బాల పోచయ్య తోపాటు జై భీమ్ అసోసియేషన్ కోశాధికారి రాపోలు రవి, సాయి ప్రసాద్, పందుల యాదగిరి, సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజు పాల్గొన్నారు.



# శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ నిర్వాహకులు ప్రసాద్ ఆధ్వర్యంలో కెరియర్ కౌన్సిలింగ్ సెమినార్

**-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల జనవరి 5 ( తెలంగాణ పత్రిక)మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్ లో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ నిర్వాహకులు ప్రసాద్ ఆధ్వర్యంలో డైరెక్టర్ నానో ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కెరియర్ కౌన్సిలర్ అండ్ మోటివేషనల్ స్పీకర్ వై.శ్రీనివాస్ ప్రేరణాత్మక ఉపన్యాసంతో నిర్వహించిన కెరియర్ కౌన్సిలింగ్ సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాసం కొత్తగా చేసినటువంటి కెరియర్ కౌన్సిలర్ వై శ్రీనివాస్ చెప్పినటువంటి మాటలు స్థానిక ప్రజల్ని యువతను ఎంతో ఆకట్టుకోగా, జీవితానికి సంబంధించి ఎలాంటి సమయాల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి జీవితాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే మనలో మార్చుకోవాల్సిన విషయాలు తీసుకోవాల్సిన నిర్ణయాలు ఎలా ఉండాలి అని, నమ్మకం పట్టుదలతో ముందుకు వెళ్లాలని ప్రేరణాత్మక అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాలనీలో యువతకు ఇలాంటి మోటివేషనల్ స్పీచ్ లు ఎంతో అవసరమని వాళ్లు విద్య, ఉద్యోగం ఇలాంటి భవిష్యత్తు నిర్ణయాల పైన ఒక నమ్మకాన్ని కల్పించుకుంటూ పట్టుదలతో ముందుకు వెళ్లే ఆస్కారం ఎంతో ఉంటుందని ఇలాంటి కౌన్సిలింగ్ సెమినార్లు నిర్వహించడం చాలా మంచి నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేంద్రబాబు మరియు కార్యవర్గం స్థానిక యువత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవుల 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5 ( తెలంగాణ పత్రిక ) కాప్రా వీరశైవుల 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వీరశైవులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రముఖులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, విజయ హైస్కూల్ కరస్పాండెంట్స్ కొప్పునూరు రాజేష్, కొప్పునూరు ప్రవీణ్, వీరశైవ పెద్దలు యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, శశి కుమార్, సమాజ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఉల్లెం బాలరాజ్, యావాపురం రవి, బందే గౌడ, శివానంద్, భీమశంకర్, గిరిజాపతి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో కాలనీ సంక్షేమ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి)/ ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో గల మంగాపురం కాలనీ సాయిబాబా దేవాలయంలో బాబా దర్శనం చేసుకుని, కాలనీ సంక్షేమ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సెక్రటరీ రవిందర్ రెడ్డి, శివపాములు, సోములు, శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్ చార్లు, వెంకటరెడ్డి, నాగేశ్వర శర్మ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, వేణు గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, పురుషోత్తం, కనకయ్య, వాసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ మేయర్ కు 5 వ డివిజన్ కార్పొరేటర్ కు సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మనీ మంజరి సాగర్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 5 ( తెలంగాణ పత్రిక )ఆదివారం బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మనీ మంజరిసాగర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి సింగిరెడ్డి పద్మా రెడ్డి 5 డివిజన్ కార్పొరేటర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో కార్పొరేటర్ చీరాల నరసింహ బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సమత యాదవ్ సంఘ సహాయ కార్యదర్శి కలకుంట్లగౌతమి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కమిటీ చీఫ్ అడ్వైజర్ తోటకూరి లక్ష్మీ జంగయ్య అడ్వైజర్ రాపోలు సువర్ణ సింగిరెడ్డి మంగమ్మ ఎక్స్ వార్డ్ నెంబర ప్రధాన కార్యదర్శి డి విమల వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# సహ చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**-సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్**

**- ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రేట్కనర్ అష్రఫ్**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ కాగజనగర్ జనవరి 05,తెలంగాణ పత్రిక కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రేట్కనర్ అష్రఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన వజ్రాయుధమని అన్నారు. సహ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం ఉద్దేశంతో రావడం జరిగిందన్నారు. సహ చట్టాన్ని స్వలాభ ప్రయోజనాల కొరకు ఉపయోగించుకోరాదని తెలిపారు. సహ చట్టం ఉద్దేశం కొరకు, సొసైటీ నియమ నిబంధనల ప్రకారం సహ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాల్లో సమాచార బోర్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ను త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాచార కమిషన్ లేకపోవడంతో పిఐఓ, మొదటి అప్పిలేట్ అధికారి దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించడం లేదన్నారు. దీనితో సహ చట్టం అమలు కుంటు పడుతుందని అన్నారు. ప్రజలకు సహ చట్టంపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉందని అన్నారు.సమాచారం తెలుసుకునే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచారం పొందవచ్చు అన్నారు. సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకోవచ్చని, సెక్షన్ 19 (3) ప్రకారం రెండవ అప్పీల్ రాష్ట్ర సమాచార కమిషన్ కు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుకబీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి లింగయ్య, జిల్లా మీడియా కన్వీనర్ రాజలింగు, జిల్లా యూత్ కన్వీనర్ కిరణ్ కుమార్, కాగజ్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మాదాసు నాగేష్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రవిదాస్, బెజ్జూరు మండల కార్యదర్శి మహేష్, సభ్యులు రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచుపల్లి లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నియామకం

కొడిమ్యాల జనవరి 05.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి నరేష్ మరియు మండల ప్రధాన కార్యదర్శి అరుణ్ మాదిగ ల ఆధ్వర్యంలో నాచుపల్లిలో ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా తాండ్రల భీమయ్య, ఉపాధ్యక్షులు చిర్ర సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొత్తూరి ప్రేమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి తాండ్రల బాబు,



# శ్రీకాంత్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్ ,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 5 ( తెలంగాణ పత్రిక) టి పి సి సి ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్ ఏరువ అశోక్ . బండ వినేష్.. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రాజన్న ఆలయంలో భక్తుల కోలాహలం...

వేములవాడ, జనవరి 05 తెలంగాణ దినపత్రికవేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సెలవు దినం సందర్భంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తజనం ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకుని సేవలో తరించారు. తర్వాత పరివార దేవతలు, ఆలయాలను భక్తజనం సందర్శించారు.

